Email : telanganaveenaoffcial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి : 01 సంచిక : 88 హైదరాబాద్ శుక్రవారం 8, - 11 - 2023 పేజీలు : 08 వెల : 04




# రేవంత్ అను నేను

## రాష్ట్ర చరిత్రలో మరో కీలక ఘట్టం
## తెలంగాణ రెండవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి
## సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్‌రెడ్డి

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ తమిళిసై ప్రమాణం చేయించారు. కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన ముఖ్యనేతలు ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. ఎల్బీ స్టేడియంలో కిక్కిరిసన జనసందోహం, అగ్రనేతల సమక్షంలో రేవంత్‌తో ప్రమాణం చేయించారు గవర్నర్ తమిళిసై. రేవంత్ ప్రమాణం స్వీకారం తర్వాత మరో 11 మంది మంత్రులు వరుసగా ప్రమాణస్వీకారం చేశారు. సీఎంతోపాటు డిప్యూటీ సీఎంగా భట్టి, మంత్రులుగా కొండా సురేఖ, సీతక్క, శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్, జూపల్లి, పొంగులేటి, తుమ్మల, రాజనర్సింహ, పొన్నం ప్రభాకర్ ప్రమాణం చేశారు. రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారానికి ఏఐసీసీ అగ్రనేతలు సోనియా, రాహుల్, ఖర్గే, ప్రియాంకతోపాటు కీలక నేత కేసీ వేణుగోపాల్, హిమాచల్ గవర్నర్ సుఖ్విందర్‌సింగ్ హాజరయ్యారు. రేవంత్ అను నేను.... అంటూ సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణం చేస్తుండగా సభా ప్రాంగణం జయజయధ్వానాలతో మార్మోగింది. అభిమానులు ఈలలు, కేకలతో హోరెత్తించారు. ప్రమాణ స్వీకారం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఒకరినొకరు కౌగిలించుకుని ప్రజలకు అభివాదం చేశారు. ప్రమాణస్వీకారోత్సవ మిగతా 2లో..

## తెలంగాణ మంత్రులు, వారి శాఖలు

తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తనతో పాటు తెలంగాణ భవిష్యత్తును నిర్ణయించే ఆయా మంత్రులకు తగిన శాఖలను కేటాయించారు. ఇక కొత్త ప్రభుత్వం లో ప్రజలకోసం పనిచేయనున్న మంత్రులు వీరే

మల్లు భట్టి విక్రమార్క - డిప్యూటీ సీఎం, రెవెన్యూ శాఖ
ఉత్తమ్ కుమార్ రెడ్డి - హోం
శ్రీధర్ బాబు - ఆర్థిక శాఖ
తుమ్మల నాగేశ్వరరావు - రోడ్లు, భవనాల శాఖ
జూపల్లి కృష్ణారావు - పౌర సరఫరాల శాఖ
దామోదర రాజనర్సింహ - ఆరోగ్య శాఖ
పొన్నం ప్రభాకర్ - బీసీ సంక్షేమ శాఖ
సీతక్క - గిరిజన సంక్షేమ శాఖ
కొండా సురేఖ - స్త్రీ, శిశు సంక్షేమ శాఖ
కోమటిరెడ్డి వెంకటరెడ్డి - పురపాలక శాఖ
పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి - నీటిపారుదల శాఖ.






## అడవి నుంచి అసెంబ్లీ వరకు
### నేడు మంత్రిగా సీతక్క ప్రయాణం



తెలంగాణ వీణ, హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీలో చెల్లెలు సెంటిమెంట్ వర్కవుట్ కావడంతో నూతనము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే సెంటిమెంట్ ను ఫాలో అవుతున్నారు. 2004లో చేవెళ్ల చెల్లెమ్మ సెంటిమెంట్ తో అధికారంలో వచ్చిన వైఎస్ రాజశేఖ రరెడ్డి మాదిరిగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఈ సంవత్సరం ఫిబ్రవరి ఆరో తేదిన ములుగు నియోజకవర్గంలో సమ్మక్క సారక్క దేవతల సన్నిధి నుండి రేవంత్ రెడ్డి పాదయాత్ర చేపట్టిన విషయం మనకు తెలిసిందే. రేవంత్ రెడ్డి పాదయాత్ర సమయంలో సీతక్క ఆయన వెంట నడిచారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ చేపట్టిన బస్సుయాత్ర కూడా చెల్లెలు సెంటిమెంట్ తో ములుగు నియోజక వర్గంలోని రామప్ప దేవాలయంలో ప్రారంభమైంది. ములుగు నియోజక వర్గంలోనే మొట్టమొదటి సభ నిర్వహించి, మిగతా 2లో..

## ఆరు గ్యారంటీలపై
# మొదటి సంతకం

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర రెండో సీఎంగా ప్రమాణం చేయనున్న రేవంత్ రెడ్డి తొలి సంతకం ఆరు గ్యారంటీలపైనే పెట్టారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ చాలా హామీలను ఇచ్చింది. వాటన్నింటి కంటే ఆరు గ్యారంటీలు చాలా ప్రధాన పాత్ర పోషించాయి. వాటిని జనాల్లోకి తీసుకెళ్లి కాంగ్రెస్ పట్ల ప్రజలకు సానుకూల దృక్పదాన్ని కలిగించారు నేతలు. అందుకే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలపైనే సంతకాలు పెడతా మని ప్రతి మీటింగ్‌లోనూ నేతలంతా చెప్పారు.

**మహాలక్ష్మి**

18 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు నెలక 2500 రూపాయల డబ్బులు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. భారీగా పెరిగిపోయిన గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించేందుకు కూడా తాము కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా గ్యాస్ సిలిండర్ ఐదు వందల రూపాయలకే ఇవ్వ బోతున్నట్టు ప్రకటించారు. దీంతోపాటు ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం హామీ కూడా బలంగా మిగతా 2లో..



## త్యాగాల పునాది మీద
# ఏర్పడిన తెలంగాణ

- అమరవీరుల ఆకాంక్షను నెరవేరుస్తాం
- తెలంగాణ సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం
- ప్రగతిభవన్ చుట్టూ ఉన్న కంచెలు బద్దలు కొట్టాము
- తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తాం
- శుక్రవారం ఉదయం 10 గంటలకు ప్రజాభవన్‌లో ప్రజా దర్బార్
- మేము పాలకులం కాదు.. ప్రజా సేవకులం
- కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటా''
- ముఖ్యమంత్రిగా తన తొలి ప్రసంగంలో రేవంత్ రెడ్డి

2లో..



## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా
# గడ్డం ప్రసాద్ కుమార్

2లో..



## ఆరు గ్యారంటీలపై మొదటి సంతకం

ప్రజల్లోకి వెళ్లింది.

**రైతు భరోసా ప్రతి ఏటా**

రైతులకు, కౌలు రైతులకు ఏకరానికి 15000 రూపాయల రైతుల భరోసాను ఇస్తామని కాంగ్రెస్ మ్యానిపెస్టోలో పెట్టింది. దీంతోపాటు వ్యవసాయ కూలీలకు 12000 రూపాయలు ఇస్తామని పేర్కొంది. వరి పంటకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇవ్వబోతున్నట్టు హామీ ఇచ్చింది.

**గృహ జ్యోతి**

గృహజ్యోతి పథకాన్ని ప్రవేశ పెట్టి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా ఇస్తామని భరోసా ఇచ్చింది.

**రైతు భరోసా ప్రతి ఏటా**

రైతులకు, కౌలు రైతులకు ఏకరానికి 15000 రూపాయల రైతుల భరోసాను ఇస్తామని కాంగ్రెస్ మ్యానిపెస్టోలో పెట్టింది. దీంతోపాటు వ్యవసాయ కూలీలకు 12000 రూపాయలు ఇస్తామని పేర్కొంది. వరి పంటకు క్వింటాకు 500 రూపాయల బోనస్ ఇవ్వబోతున్నట్టు హామీ ఇచ్చింది.

**గృహ జ్యోతి**

గృహజ్యోతి పథకాన్ని ప్రవేశ పెట్టి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల విద్యుత్‌ను ఉచితంగా ఇస్తామని భరోసా ఇచ్చింది.

**ఇందిరమ్మ ఇండ్లు**

ఇల్లు లేని వారికి ఇంటి స్థలం ఇచ్చి ఐదు లక్షల రూపాయలు ఇచ్చి ఇళ్లు కట్టుకునేలా ప్రోత్సహిస్తామని పేర్కొంది. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులకు వారి కుటుంబాలకు 250 చదరపు గజాల ఇంటి స్థలం ఇస్తామని గ్యారంటీ ఇచ్చింది.

**యువ వికాసం**

విద్యార్థులకు ఐదు లక్షల విద్యా భరోసా కార్డులు ఇవ్వాలని నిర్ణయించింది. ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు హామీ ఇచ్చింది.

**చేయూత**

చేయూత పథకం కింద ప్రస్తుతం ఇస్తున్న పింఛన్‌లను 4000 వేలకు పెంచబోతున్నట్టు తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ బీమా ను కూడా 10 లక్షలు చేయబోతున్నట్టు వెల్లడిరచారు. వీటితోపాటు ప్రతి జిల్లాకు ప్రత్యేక డిక్లరేషన్ ఇచ్చారు. ఇలా భారీ హామీలను కాంగ్రెస్ పార్టీ ఇచ్చింది. వీటి అమలుపైనే ప్రధానంగా దృష్టి పెట్టబోతున్నట్టు కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు . ప్రతి బహిరంగ సభలో ఏఐసీసీ అగ్రనేతలు పాల్గొన్న అన్ని ప్రచార కార్యక్రమాల్లో ఈ ఆరు గ్యారంటీలపైనే ప్రధానంగా ఫోకస్ పెట్టారు. అందుకే ఈ ఆరు గ్యారంటీలను మొదటిగా అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం భావిస్తోంది.

## తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్ నియమితులయ్యారు. గతంలో.. ఇద్దరు సీఎంల కేబినేట్‌లో పని చేసిన అనుభవం ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్‌ను తెలంగాణ అసెంబ్లీ స్పీకర్‌గా బాధ్యతలు అప్పగించింది కాంగ్రెస్ సర్కారు. దళిత సామాజిక వర్గానికి చెందిన గడ్డం ప్రసాద్ కుమార్.. రంగారెడ్డి జిల్లా మర్పల్లిలో జన్మించారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసుకున్న గడ్డం ప్రసాద్.. 2008 ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా వికారాబాద్ నుంచి పోటీ చేసి తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్‌లో గడ్డం ప్రసాద్ మంత్రిగా పనిచేశారు. 2012లో సీఎంగా చేసిన కిరణ్ కుమార్ రెడ్డి కేబినెట్‌లోనూ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాత వచ్చిన 2014, 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గడ్డం ప్రసాద్ కుమార్ వరుస ఓడిపోయారు. 2022లో టీపీసీసీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా నియమితులయ్యారు. కాగా.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మళ్లీ.. వికారాబాద్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. రెండు సార్లు మంత్రిగా చేసిన అనుభవం ఉండడంతో కాంగ్రెస్ అధిష్ఠానం గడ్డం ప్రసాద్ కుమార్‌కు స్పీకర్ బాధ్యతలు అప్పగించింది.

## త్యాగాల పునాది మీద ఏర్పడిన తెలంగాణ



తెలంగాణ వీణ, హైదరాబాద్ : ప్రగతిభవన్ చుట్టూ ఉన్న కంచెలు బద్దలు కొట్టామని.. ఇకపై అందరూ ప్రగతిభవన్‌కు రావచ్చు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన తొలి ప్రసంగంలో తెలిపారు. గురువారం ఎల్బీస్టేడియంలో ప్రమాణస్వీకార మహోత్సవం అంగరంగవైభవంగా జరిగింది. తెలంగాణ నూతన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం చేశారు. రేవంత్‌తో పాటు 11 మంది మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణస్వీకారం అనంతరం ముఖ్యమంత్రిగా రేవంత్ తొలిసారి ప్రసంగించారు.''పోరాటాలతో ఏర్పడ్డ రాష్ట్రం తెలంగాణ. త్యాగాల పునాది మీద తెలంగాణ ఏర్పడిరది. తెలంగాణ సమగ్రాభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం. ప్రజా ప్రభుత్వం ఏర్పాటులో కృషి చేసిన అందరికీ ధన్యవాదాలు. అమరవీరుల ఆకాంక్షను నెరవేరుస్తాం. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు చేస్తాం. ప్రగతిభవన్ చుట్టూ ఉన్న ఇనుప కంచెను బద్దలు కొట్టాం. ప్రగతిభవన్‌కు ఇక అందరూ వెళ్లొచ్చు. తెలంగాణ ప్రజలు నా మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెడతా. రేపు (శుక్రవారం) ఉదయం 10 గంటలకు ప్రజాభవన్‌లో ప్రజా దర్బార్ నిర్వహిస్తాం. మేము పాలకులం కాదు.. ప్రజా సేవకులం. ప్రతీ కార్యకర్త కష్టాన్ని గుర్తు పెట్టుకుంటా. కార్యకర్తలను గుండెల్లో పెట్టి చూసుకుంటా'' అంటూ హామీ ఇస్తూ.. జై కాంగ్రెస్, జై జై సోనియమ్మ అంటూ ముఖ్యమంత్రి రేవంత్ తన ప్రసంగాన్ని ముగించారు. కాగా.. ఎల్బీస్టేడియంలో జరిగిన ఈ ప్రమాణస్వీకార మహోత్సవానికి ఏఐసీసీ అగ్రనేతలు హాజరయ్యారు.

# రేవంత్ అను నేను

మొదటిపేజీ తరువాయి..

వేదికపై రేవంత్‌రెడ్డి కుటుంబసభ్యులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. రేవంత్ భార్యతోపాటు కూతురు, అల్లుడు, మనువడు హాజరయ్యారు. ఎల్బీ స్టేడియం పరిసరాలు కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులతో కిక్కిరిసిపోయాయి. కళాకారుల డప్పుదరువులు, ఆటపాటలు, మహిళలు బోనాలతో రావడంతో స్టేడియం సందడిగా మారింది. ఎల్బీ స్డేడియం ముందు లంబాడీ వేషధారణలో మహిళలు నృత్యాలతో ఆకట్టుకున్నారు. వేపమండలతో చిన్నారుల డ్యాన్సు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

తెలంగాణ రాష్ట్ర రెండో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఎనుముల రేవంత్ రెడ్డి..

**సీఎం హోదాలో తొలి ప్రసంగం ...**

తెలంగాణ రాష్ట్రం ఆశామాషీగా ఏర్పడలేదని.. ఎందరో ఉద్యమకారుల పోరాటాలు, త్యాగాల సాక్షిగా ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ సమిధగా మారి తెలంగాణను ఇచ్చిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణలో గత పదేళ్లుగా ప్రజాస్వామ్యం హత్య చేయబడిందని.. ప్రజల గోడు వినిపించుకునే వాళ్లు లేక తెలంగాణ మౌనంగా బాధ భరించిందంటూ గత ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రగతిభవన్‌ను గడీగా మార్చుకుని పాలన సాగించారంటూ.. గత సర్కారుపై దుమ్మెత్తిపోశారు. చివరికి.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుకునేందుకు తెలంగాణలో ప్రజాప్రభుత్వం ఏర్పడిందని అభివర్ణించారు. ఇక నుంచి తెలంగాణ ప్రభుత్వంలో అన్ని వర్గాలు, అన్ని ప్రాంతాలు నిష్పక్షపాతంగా అభివృద్ధి చెందుతాయని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

సీఎంగా తాను ప్రమాణం చేస్తుంటే.. అటు ప్రగతి భవన్ చుట్టూ వేసి కంచెను బద్దలు కొట్టించామంటూ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇక నుంచి ప్రగతి భవన్ కాదని.. జోతిరావుపూలే ప్రజాభవన్ అని తెలిపారు. ప్రజాభవన్‌కు ప్రజలు ఎప్పుడంటే అప్పుడు నిరంభ్యంతరంగా ఎవరైనా రావచ్చని స్పష్టం చేశారు. తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపించేందుకు తమ విలువైన సూచనలు, సలహాలు అందించొచ్చని స్పష్టం చేశారు. శుక్రవారం రోజున జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌లో ప్రజా దర్బారు నిర్వహిస్తామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలే భాగస్వాములని రేవంత్ స్పష్టం చేశారు.

**'పాలకులం కాదు.. సేవకులం' -రేవంత్ రెడ్డి**

తెలంగాణలో అమరవీరుల ఆకాంక్షలను నెరవేరుస్తామన్నారు రేవంత్ రెడ్డి. నాలుగు కోట్ల ప్రజలకు అందులో ముఖ్యంగా రైతులు, విద్యార్థులు, నిరుద్యోగులకు న్యాయం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. తాము పాలకులం కాదని.. సేవకులమని.. అందుకే ప్రజాప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని.. మాట ఇస్తున్నట్టు సీఎం తెలిపారు. ప్రమాణ స్వీకారం చేసిన మంత్రి మర్గంతో తెలంగాణలోని నలువైపులా సామాజిక న్యాయం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ మేటి నగరాలతో పోటీ పడేలా.. శాంతి భద్రతలను కాపాడుతూ అభివృద్ధి చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో.. సోనియమ్మ అండతో, ఖర్గే నాయకత్వంలో, రాహుల్, ప్రియాంక విలువైన సలహాలతో.. కాంగ్రెస్ కార్యకర్తలు ఇచ్చిన ధైర్యాన్ని గుండెల నిండా నింపుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని, నిస్సహాయులకు అండగా ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి మాట ఇచ్చారు. పదేళ్ల పాటు మువ్వన్నెల జెండాను మోసి, ప్రాణ త్యాగాలకు కూడా సిద్ధపడిన కాంగ్రెస్ కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటానని రేవంత్ తెలిపారు. ప్రసంగం అనంతరం.. సీఎం హోదాలో రెండు ఫైళ్లపై రేవంత్ రెడ్డి సంతకాలు చేశారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు.. తెలంగాణ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే.. ఆరు గ్యారెంటీల ఫైలుపై రేవంత్ రెడ్డి తొలి సంతకం చేశారు. కాంగ్రెస్ సర్కారు ఏర్పడిన వెంటనే మొదటి ఉద్యోగం ఇస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన మాటను రేవంత్ రెడ్డి నిలబెట్టుకున్నారు. దివ్యాంగురాలైన రజినికి వేదికపైనే ఉద్యోగ నియామక పత్రం అదించారు. అనంతరం నేరుగా తాజ్ కృష్ణ హోటల్ కు చేరుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. ఇక్కడ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన వారికి ఏఏ శాఖలు కేటాయించాలి అనేదానిపై చర్చించారు. సమావేశం సీఎం సెక్రటేరియట్ కు చేరుకోనున్నారు. ఇందులో భాగంగా అక్కడ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు . సెక్రటేరియట్ చేరుకున్న వెంటనే పోలీసులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి గౌరవ వందనం సమర్పించారు. ప్రస్తుతం సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీగా శేషాద్రిని, తెలంగాణ ఇంటెలిజెన్స్ చీఫ్ గా శివధర్ రెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

**సోనియా, రాహుల్ లకు నమస్కారములు**



మంత్రులందరూ ప్రమాణ స్వీకారం తర్వాత సోనియా, రాహల్ గాంధీలతో పాటు ముఖ్య నేతలందరికీ నమస్కరించారు. అయితే అందరూ సీతక్కకు ప్రత్యేక గౌరవం ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు .. సోనియా లేచి నిలబడి.. ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని మాట్లాడారు. రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక కూడా సీతక్కను ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ లో చేరిన తర్వాత సీతక్క పార్టీ కష్టపడ్డారు. భారత్ జోడో యాత్రలో కూడా కీలక పాత్ర పోషించారు. మహిళా కాంగ్రెస్ కీలక బాధ్యతల్లో ఉన్నారు. పైగా ఆమె నక్సల్ ఉద్యమం నుంచి ప్రజా రాజకీయాల్లోకి వచ్చారు. అందుకే.. సీతక్కపై అందరూ ప్రత్యేకమైన గౌరవం చూపించారు. ఆమె ప్రస్థానం స్పూర్తిదాయకంగా ఉండటం వల్ల ప్రతి సందర్భంలోనూ సీతక్క ప్రత్యేకంగా నిలుస్తున్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏఐసీసీ అగ్రనేతలందరూ తరలి వచ్చారు. ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, రాహల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాతో పాటు కాంగ్రెస్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు.. ఇతర నేతలు కూడా తరలి వచ్చారు. ఈ సందర్భంగా ఎల్బీ స్టేడియం కిక్కిరిసిపోయింది. ముఖ్యమైన నేతలందరూ తరలి రావడంతో హైదరాబాద్ మొత్తం సందడిగా మారింది. ముందుగా పార్టీ అగ్రనేత సోనియాగాంధీతో కలిసి ప్రత్యేక వాహనంలో రేవంత్ వేదిక వద్దకు చేరుకున్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన ముఖ్యనేతలు ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరయ్యారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకతో పాటు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, మాజీ సీఎంలు, సీనియర్ నేతలు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున కాంగ్రెస్ ముఖ్యనేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. తెలంగాణ నూతన స్పీకర్‌గా వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్‌ను కాంగ్రెస్ అధిష్ఠానం ఎంపిక చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో ఆయన మంత్రిగా పనిచేశారు. తాజాగా ఆయన్ను స్పీకర్‌గా ఎంపిక చేస్తూ కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుంది.







# అడవి నుంచి అసెంబ్లీ వరకు

మొదటిపేజీ తరువాయి..

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ విజయ వంతంగా అధికారంలోకి రాగలిగింది. సబితా ఇంద్రారెడ్డిని సెంటిమెంట్ గా భావించిన రాజశేఖర్ రెడ్డి నాడు సబితాఇంద్రారెడ్డికి మంత్రి పదవి ఇచ్చి కృతజ్ఞత చాటారు. మరి రేవంత్ రెడ్డి సీతక్క కు ఏకంగా డిప్యూటిసీఎం పదవి ఇచ్చి సరికొత్త చరిత్ర సృష్టించారు. దీంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. అది కూడా కీలక శాఖ బాధ్యతలు అప్పగించడం ఈ చర్చకు దారి తీసింది. సీతక్క అసలు పేరు ధనసరి అనసూయ. ఆమె రెండుసార్లు ఎమ్మెల్యేగా ములుగు శాసనసభ నియోజకవర్గం ఎన్నుకోబడ్డారు. అంతే కాదు ఆమె అఖిల భారత మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పదవిలో కొనసాగుతున్నారు. ధనసరి అనసూయ పూర్వాశ్రమంలో నక్సలైట్. 13 ఏళ్ల ప్రాయంలోనే ఆమె నక్సలైట్ ఉద్యమానికి ఆకర్షితురాలై అడవి బాట పట్టారు. సీతక్క 1988 లో నక్సల్ పార్టీలో చేరినప్పుడు ఏడో తరగతి విద్యార్థి. ఫూలన్ దేవి రచనల నుండి ప్రేరణతో సీతక్క తొలుత విప్లవోద్యమం వైపు అడుగులు వేశారు. ఆ మార్గంలో జనశక్తి (సీపీఐ) (ఎంఎల్) పార్టీలో చేరారు. నక్సలైట్ గా ఉన్న సమయంలో జననాట్య మండలి కళాకారులు గద్దర్, విమలక్క ఆమె గ్రామాల్లో తిరిగి ప్రజలను చైతన్యవంతులను చేసారు. రాజ్య హింసను కళ్ళకు కట్టే నాటకాలతో ప్రజలను చైతన్యవంతం చేశారు. కూలీరేట్ల, పాలేర్ల జీతాల పెంపు, అధికవడ్డీలకు వ్యతిరేకంగా ఆమె వీరోచితంగా పోరాడారు. గిరిజన ప్రాంతాలలో భూములు ఆక్రమించుకున్న భూస్వాములకు వ్యతిరేకంగా ఆమె పోరాటం సాగించారు. అమాయక గిరిజనులపై అటవీ అధికారులు, పోలీసులు సాగిస్తున్న దాష్టీకానికి వ్యతిరేకంగా ఉద్యమించారు.గిరిజన రైతాంగ పోరాటానికి బాసటగా నిలిచారు. పెత్తందార్లు గిరిజన అమాయకులపై కాల్పులు జరిపి చాలా మందిని చంపివేశారు, స్త్రీలను అవమానించారు. భూస్వాములు చేసిన ఈ హత్యలపై అప్పట్లో పాలకులు కానీ, పోలీసులు కాని ఎటువంటి చర్యా తీసుకోలేదు. దీంతో గిరిజన సాయుధపోరాటం అనివార్యమైంది. ఈ పోరాటానికి సీతక్క నాయకత్వం వహించారు. బెంగాల్ లోని నక్సల్బరీ ఉద్యమం ఆమెకు ప్రేరణగా నిలిచింది. మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలవాలని అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు పిలుపునిచ్చారు. దీంతో పోరుబాట వదిలి లొంగిపోయారు. ఆరోగ్య కారణాలరీత్యా ఆమె జనజీవన స్రవంతిలో కలిసారు. సీతక్క కామ్రేడ్‌గా దాదాపు రెండు దశాబ్దాలు గడిపారు. ఈ సమయంలో వరసకు ఆమె బావ అయిన దళకమాండర్ ని వివాహం చేసుకున్నారు. వారికి ఒక కొడుకు. ఆమె అజ్ఞాత జీవితానికి గుడ్‌బై చెప్పి జన జీవన స్రవంతిలోకి కల్సిన తర్వాత హైదరాబాద్లో న్యాయవాదిగా మారారు. సీతక్క సామాజిక సేవలో చురుకుగా ఉండటంతో అప్పటి ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమెకు ములుగు టికెట్ ఇచ్చినప్పటికీ కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో పరాజయం చెందారు. దీంతో ఆమె డిప్రెషన్ కు గురైంది. ఈ సమయంలో చంద్రబాబు రెండోసారి ములుగు టికెట్ ఇచ్చి సీతక్కను గెలిపించుకున్నారు. 2009 ఎన్నికల్లో మహాకూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపు నుండి పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య పై గెలిచి తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత 2014లో టీడీపీ అభ్యర్థినిగా బరిలో దిగారు. ఆ అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి అజ్మీరా చందూలాల్ చేతిలో ఓడిపోయారు.తెలంగాణ వాదం బలంగా ఉండటంతో ఆమె కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సమితి అభ్యర్థి అజ్మీరా చందులాల్ పై 22,671 ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థి సీతక్క గెలిచారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో అదే ములుగు నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ అభ్యర్థి, మాజీ నక్సలైట్ నాగజ్యోతిపై గెలిచారు.

# స్పీకర్ వద్దంటున్న సీనియర్లు

తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ సీఎం ఎవరనేది తేలిపోయింది.. మంత్రులు కూడా దాదాపు ఖరారయ్యారు. అయితే, మంత్రుల కంటే ముందు స్పీకర్ ఎవరు అనేది తేలాల్సి ఉంది. స్పీకర్ పదవి ఇస్తామన్నా ఎవరూ ముందుకు రావడం లేదట కాంగ్రెస్ పార్టీలోని సీనియర్లు. సీనియర్ నేతలంతా తమకు స్పీకర్ పదవి వద్దంటే వద్దు అని దూరం జరుగుతున్నారట. స్పీకర్‌గా పని చేస్తే మళ్లీ గెలవరనే ఒక విశ్వాసం రాజకీయ నేతల్లో గాఢంగా ఉంది. గతంలో స్పీకర్‌గా పని చేసిన వారంతా ఓడిపోయారే తప్ప.. ఎన్నడూ గెలిచిన దాఖలాలు లేవు. అయితే, పోచారం శ్రీనివాస్ రెడ్డి మాత్రం ఆ మూఢ నమ్మకాన్ని బ్రేక్ చేశారు. ఈ ఎన్నికల్లో ఆయన ఘన విజయం సాధించారు. ఏది ఏమైనా.. స్పీకర్‌గా చేసేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. పోచారం గెలుపును ఉదాహరణగా చూపించినా.. మాకు వద్దే వద్దంటున్నారు నేతలు. స్పీకర్ పదవి ప్రచారంలో తుమ్మల నాగేశ్వరరావు, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు పేరు బలంగా వినిపిస్తోంది. అయితే, శ్రీధర్ బాబు, రాజనర్సింహ తమకు స్పీకర్ వద్దంటే వద్దు అని కరాఖండిగా చెప్పేస్తున్నారు. అయితే, ఖమ్మం జిల్లాలో మంత్రి పదవులు దక్కి వారి లిస్ట్‌లో భట్టి విక్రమార్క, కూనంనేని సాంబశివరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉండటంతో.. తుమ్మల నాగేశ్వరరావుకే స్పీకర్ పదవి ఇస్తారని ప్రచారం జరుగుతుంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 64 స్థానాల్‌లో కాంగ్రెస్ గెలుపొంది.. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీని సాధించిన విషయం తెలిసిందే. తెలంగాణలో ముఖ్యమంత్రి ఎవరనే అంశాన్ని కాంగ్రెస్ అధిష్టానం తేల్చేసింది. మంత్రులు పేర్లను కూడా దాదాపు ఫైనల్ చేసింది. గురువారం నాడు సీఎం రేవంత్ రెడ్డితో పాటు.. మంత్రులు కూడా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. అయితే, స్పీకర్ పదవి విషయంలోనే తేడా వస్తోంది. ఈ పదవిని స్వీకరించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో.. ఏం చేయాలని ఆలోచనలో పడ్డారు కాంగ్రెస్ నేతలు. మరి చివరకు ఆ స్పీకర్ పదవి ఎవరిని వరిస్తుందో చూడాలి.

**ఆరు ఎమ్మెల్సీ పోస్టులు ఖాళీ**



తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పరాజయంతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రానుంది. అయితే ప్రస్తుతం ఎమ్మెల్సీలుగా ఉన్న పాడి కౌశిక్ రెడ్డి, కడియం శ్రీహరి, పల్లా రాజేశ్వర్ రెడ్డి అలాగే కసిరెడ్డి నారాయణరెడ్డి ఈ ఎన్నికల్లో గెలిచారు. అయితే వీళ్లు తమ ఎమ్మెల్సీ పదవులకు రాజీనామ చేయనున్నారు. దీంతో రాష్ట్రంలో ఏకంగా నాలుగు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్నాయి. అంతేకాదు ప్రస్తుతం గవర్నర్ కోటాలో మరో రెండు స్థానాలు కూడా ఖాళీగా ఉన్నాయి. మొత్తం కలిపితే ఆరు ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేయాల్సి ఉంటుంది. తెలంగాణ ముఖ్యమంత్రిగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ హైకమాండ్ ఎంపిక చేసిన సంగతి తెలిసిందే. ఎల్బీస్టేడియంలో రేవంత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అయితే ఎమ్మెల్సీగా రేవంత్ ఎవరికి అవకాశం ఇస్తారో తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే. అయితే ఎమ్మెల్సీ రేసులో షబ్బీర్ అలీ, అద్దంకి దయాకర్‌తో పాటు మరికొందరి పేర్లు వినిపిస్తున్నాయి. అలాగే సీపీఐ నేతలకు కూడా అవకాశం ఇస్తారనే చర్చ నడుస్తోంది.



## భారీ ప్రక్షాళన దిశగా జగన్



నెల్లూరు, తెలంగాణా వీణా: ఏపీ సీఎం జగన్ భారీ ప్రక్షాళనకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. తెలంగాణలో అధికార బీఆర్ఎస్ దెబ్బ తినడంతో జగన్ సైతం ముందస్తు చర్యలు చేపడుతున్నారు. కెసిఆర్, జగన్ ఒకటే నన్న భావన ప్రజల్లో ఉంది. గత నాలుగున్నర సంవత్సరాలుగా కేసీఆర్ జగన్ అనుసరించారని ఏపీలోవి పక్షాలు ఆరోపిస్తున్నాయి. అటువంటి కెసిఆర్ ఓటమితో జగన్లో అంతర్మధనం ప్రారంభమైనట్లు తెలుస్తోంది. కెసిఆర్ విషయంలో జరిగిన తప్పులు.. ఏపీలో తన విషయంలో జరగకూడదని జగన్ భావిస్తున్నట్లు సమాచారం. అవసరమైతే కొంతమంది నాయకులను వదులుకొని కొత్తవారికి టిక్కెట్ ఇవ్వాలని చూస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.వాస్తవానికి తెలంగాణలో సంక్షేమ పథకాలతో పాటు పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు జరిగాయి. సంక్షేమంతో పాటు అభివృద్ధిని కేసీఆర్ ప్రాధాన్యం ఇచ్చారు. కానీ ఆయనకు ఓటమి తప్పలేదు. క్షేత్రస్థాయిలో ఎమ్మెల్యేలపై వ్యతిరేకత బీఆర్ఎస్ కొంపముంచినట్లు తెలుస్తోంది. సీఎంగా తెలంగాణ ప్రజలు కేసీఆర్ కు మంచి మార్కులే వేసినా.. దిగువ స్థాయిలో ఎమ్మెల్యేలతో పాటు పార్టీ క్యాడర్ చేసిన పనులే ఓటమికి కారణమని తేలింది. అయితే తెలంగాణతో పోల్చుకుంటే అంతకుమించిన స్థాయిలో ప్రభుత్వం పై వ్యతిరేకత ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుంటే జగన్కు ప్రమాదం తప్పదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.దేశంలో ఎక్కడా లేనివిధంగా ఏపీలో జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు.ప్రజలకు నేరుగా నగదు పంచుతున్నారు. వారి ఆర్థిక జీవన ప్రమాణాలు పెంచుతున్నట్లు భావిస్తున్నారు. కానీ ఎటువంటి అభివృద్ధి లేదని, విధ్వంసకర పాలన కొనసాగుతోందని జగన్ సర్కార్ పై ఒక రకమైన విమర్శ ఉంది. ఆయన తీవ్ర ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటున్నట్లు తెలుతోంది. ఇటువంటి సమయంలో జాగ్రత్త తీసుకోకుంటే ఘోర పరాజయం తప్పదని కొన్ని రకాల నివేదికలు చెబుతున్నాయి. ఈ తరుణంలో జగన్ క్షేత్రస్థాయిలో సర్వేలు, నివేదికలు తెప్పించుకుంటున్నారు. అత్యంత ఘోరంగా పనితీరు ఉన్న ప్రజా ప్రతినిధులను పక్కన పెట్టే యోచనలో ఉన్నారు.ఇకనుంచి జిల్లాల వారీగా ఎమ్మెల్యేలను పిలిచి కరాకండిగా తేల్చేయాలని జగన్ భావిస్తున్నారు. పనితీరు బాగాలేని ఎమ్మెల్యేలను పక్కన పెట్టాలని చూస్తున్నారు. పార్టీ అధికారంలోకి వస్తే మరోసారి అవకాశం కల్పిస్తామని.. నామినేటెడ్ పదవి ఇస్తామని వారిని ఒప్పిస్తున్నారు. అదే సమయంలో వెనుకబడిన ఎమ్మెల్యేల కు ప్రత్యామ్నాయంగా కొంతమంది నేతలను గుర్తిస్తున్నారు. వారికే టికెట్ కేటాయించేందుకు సిద్ధపడుతున్నారు. ఈ తాజా పరిణామాలతో అధికార పార్టీలో ఒక రకమైన ఆందోళన కలిగిస్తోంది. ఈ సడన్ మార్పుతో నష్టమే తప్ప లాభం ఉండదని సీనియర్లు భావిస్తున్నారు. అయితే ఇప్పటికే కేసీఆర్ ఓటమి, ఏపీలో ప్రజా వ్యతిరేకత దృష్ట్యా జగన్ కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

## 11 లక్షల 66 ఎకరాల అసైన్డ్ ల్యాండ్ లకు రికార్డులు



రాజమండ్రి, తెలంగాణా వీణా: భూమిలేని పేదలకు దశాబ్దాల కాలంగా అనేక ప్రభుత్వాలు పంపిణీ చేసిన అసైన్డ్ భూముల్లో రాష్ట్ర వ్యాప్తంగా 11.61 లక్షల ఎకరాలకు సరైన రికార్డులు లేవని ప్రభుత్వం చెబుతోంది. ఇందులో కేవలం 11,266 ఎకరాల భూములు నీటివనరుల (వాటర్‌బాడీ) కింద ఉన్నాయి. ఇదిలా ఉంటే మిగిలిన భూములకు యజమానులు వీరేననే నిర్ధారించేందుకు సరిపడా రికార్డులు లేవని ప్రభుత్వం పేర్కొంటుండటం వ్యూహాత్మకమేనా అనే చర్చ నడుస్తోంది. ఆ సాకుతో గ్రామ స్థాయిలోని పెత్తందారులు, రాజకీయ నాయకులు, బడా బాబులకు ఆయా భూములను సులభంగా కట్టబెట్టేందుకే ఈ ప్రయత్నమని అంటున్నారు. అసైన్డ్ ల్యాండ్స్ పంపిణీ చేసి 20 ఏళ్లు దాటినా నిజమైన లబ్ధిదారులకు ఆయా భూములకు సంబంధించి భూ యాజయాన్య హక్కులు కల్పించేందుకు వీలుగా ఆంధ్రప్రదేశ్ అసైన్‌మెంట్ ల్యాండ్స్ (ప్రొహిబిషన్ ఆఫ్ ట్రాన్స్‌ఫర్స్) యాక్ట్`1977కు ప్రభుత్వం సవరణలు చేసింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం అసైన్డ్ ల్యాండ్స్ లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియలో ఇప్పటి వరకు 10.58 లక్షల ఎకరాల భూములకు యాక్ట్ నెంబరు 35 ఆఫ్ 2023 ప్రకారం ఆయా భూ యజమానులకు భూ యాజమాన్య హక్కులకు సంబంధించి పత్రాలు పంపిణీ చేసే కార్యక్రమం ఒకవైపు నడుస్తోంది.ఫ్రీహోల్డ్ సర్టిఫికెట్ (యాజమాన్య హక్కు) ఇవ్వడానికి ఇకెవైసి పద్ధతిని ప్రభుత్వం అవలంభిస్తోంది. ఇందుకు సంబంధించిన భూములను వెబ్‌ల్యాండ్‌లో మార్పులు చేసేందుకు గ్రామ రెవెన్యూ అధికారులు భూ యజమానిని ధ్రువీకరించాల్సి ఉంటుంది. తొలుత విఆర్ఒ, అనంతరం తహశీల్దార్, ఆర్‌డిఒ, జాయింట్ కలెక్టర్, కలెక్టర్ ద్వారా ఆయా సర్వే నెంబర్లకు సంబంధించిన ఫైలు అప్రూవల్ అయిన అనంతరం 22(ఎ) నుంచి తొలగించడానికి జిల్లా రిజిస్ట్రార్‌లకు పంపించడం జరుగుతుంది. ఇటీవల జరిగిన రెవెన్యూ వర్క్‌షాపులో తీసుకున్న నిర్ణయం ప్రకారం రీ వెరిఫికేషన్ కోసం విఆర్ఒ లాగిన్‌లోకి ఆయా భూముల వివరాలు పంపుతున్నట్లు కలెక్టర్లకు నాడు పంపిన ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది.అసైన్డ్ భూమిగా నమోదు చేయబడిన సందర్భాల్లో పట్టాదారు కాలమ్‌లో 'మిగులు భూమి', 'ప్రభుత్వ భూమి', తెలియనది, 'క్లెయిమ్ చేయని భూమి' పట్టాదారు అసైన్డ్ భూములు, ఎడబ్ల్యుడి భూములు లేదా ఏదైనా ఇతర వ్యక్తీకరణ (పట్టాదారు పేరు కాకుండా) ఉన్న భూములు 2023 చట్టం 35 ప్రకారం అసైన్డ్ చేయబడి, అర్హత కలిగి ఉన్నయో లేదో తనిఖీ చేయడానికి తిరిగి ధ్రువీకరించాలని ప్రభుత్వం ఆ ఉత్తర్వుల్లో పేర్కొంది. విఆర్ఒలు ధ్రువీకరించిన భూములను ఎలక్ట్రానిక్ రెవెన్యూ (వెబ్‌ల్యాండ్) రికార్డుల్లో పట్టాదారు పేరును చేర్చడానికి సదుపాయం కల్పించవచ్చని ప్రభుత్వం పేర్కొంది. కర్నూలు జిల్లాలో కొన్ని అసైన్డ్ భూములు ప్యూరిఫికేషన్ ఆఫ్ ల్యాండ్ రికార్డ్సులో ప్రభుత్వ భూమి 'కేటాయించలేదు' అని నమోదు చేసినట్లు గుర్తించినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఆయా భూములకు నిజమైన యజమానులు ఎవరనే అంశాన్ని గుర్తించేందుకు విఆర్ఒ లాగిన్‌లోకి పంపడం జరిగిందని సమాచారం. ఇక్కడే పెద్ద ఎత్తున రాజకీయ నాయకుల ఒత్తిడులతో భూములు చేతులు మారే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ముఖ్యంగా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల ఒత్తిడులు అధికంగా ఉంటాయనే చర్చ నడుస్తోంది.చుక్కల భూములను ప్రభుత్వం నాలుగు రకాలుగా వర్గీకరించింది. 22(ఎ)(1)(ఎ),(బి), (సి),(డి), అండ్ (ఇ) కింద నిషేధించబడిన జాబితాలో పొందుపరిచారు. వీటిలో షరతుల గల పట్టా భూములు, ప్రభుత్వ భూములు/లంక భూములు కొత్త అసైన్‌మెంట్, గ్రామ సేవా ఇనామ్‌లు భూములను నిషేధిత భూముల జాబితాలో తొలగించి వెబ్ ల్యాండ్ సవరణ చేయవచ్చని సూచించారు.

# కూటమిలో బీజేపీ లెక్కేంటి

విజయవాడ,తెలంగాణ వీణా: తెలంగాణలో జనసేన చవిచూసిన దారుణ ఓటమి ఏపీలో ప్రభావం చూపుతుందా? కచ్చితంగా కొంత డ్యామేజ్ అయితే ఉంటుంది. తెలంగాణలో జనసేన పోటీ చేయడం ఇదే మొదటిసారి. 8 స్థానాల్లో పోటీ చేస్తే ఒక్క సీట్లో కూడా గెలవలేదు. కనీసం డిపాజిట్లు దక్కలేదు. 8 మంది అభ్యర్థులకు వచ్చిన ఓట్లన్నీ కలిపితే 59వేలు మాత్రమే. అది కూడా బీజేపీతో పొత్తులో ఉండి. పోనీ, జనసేన వల్ల బీజేపీకి ఏమైనా లాభం జరిగిందా అంటే.. అదేం లేదు. గ్రేటర్‌లో బలం ఉందనుకున్న పార్టీకి కేవలం ఒకే ఒక్క సీటు వచ్చింది. ఓవరాల్‌గా జనసేన ఓట్లు బీజేపీకి వెళ్లలేదు, బీజేపీ ఓట్లు జనసేనకు రాలేదు. పేరుకే పొత్తు తప్ప రెండు పార్టీల మధ్య ఓట్ షేరింగ్ జరగనేలేదని అర్థం. టీడీపీతో జరిపే సీట్ల చర్చలో తెలంగాణ ఓటమి కచ్చితమైన ప్రభావం చూపిస్తుందంటున్నారు కొందరు. ఎందుకంటే.. పవన్ కల్యాణ్‌ను సీఎంగా చూడాలనేది జనసేన కార్యకర్తల ఆరాటం. కాని, సంస్థాగతంగా తమ బలం ఎంత అన్నది అభిమానులు, కార్యకర్తలు ఆలోచించడం లేదు. పవన్‌ను చూసుకుని పార్టీ చాలా బలంగా ఉందని చెప్పుకోవడం తప్ప ఆ అభిమానం ఓట్లుగా మారవు అని గత ఎన్నికల్లోనే అర్థమైంది. నిజానికి తెలంగాణ ఎన్నికల్లోనూ ఇదే రిఫ్లెక్ట్ అయింది. తెలంగాణలో జనసేనకు బలమైన ఓటు బ్యాంక్ ఉందని ఆ పార్టీ చెప్పుకుంది. ఆ బలం చూసుకునే ఎన్నికలకు ఒంటరిగా వెళ్తామని మొదట ప్రకటించింది కూడా. తెలంగాణలో 32 సీట్లలో పోటీకి రెడీ అయింది. చివరికి 8 సీట్లలోనే పోటీ చేసింది. కాని, ఆనాడు జనసేన చెప్పిందేంటంటే.. కనీసం 25 అసెంబ్లీ స్థానాల్లో బలమైన ఓటు బ్యాంక్ తమ సొంతం అని. కాని, ఎన్నికల ఫలితాలు చూస్తే.. 8 మంది పోటీ చేసినా అందరికీ కలిపి 60వేల ఓట్లు కూడా రాలేదు. అంటే, మాటలు, ప్రకటనల్లో మాత్రమే జనసేనకు బలం తప్పు.. వాస్తవానికి ఆ పార్టీ పరిస్థితి ఏంటో గణాంకాలే చెబుతున్నాయి. రేప్పొద్దున టీడీపీతో సీట్ల గురించి చర్చించేటప్పుడు కూడా ఈ టాపిక్ రాకుండా ఉంటుందా అన్న చర్చ జరుగుతోంది. జనసేనకు మహా అయితే ఓ పాతిక సీట్లు ఇస్తారనే చర్చ జరిగినప్పుడు ఆ పార్టీ కార్యకర్తలు టీడీపీపై మండిపడ్డారు. అందుకే, పవన్ కల్యాణ్ కూడా గౌరవప్రదమైన సీట్లు అడుగుతాం అన్నారు. చంద్రబాబు అరెస్టై జైల్లో ఉన్నప్పుడు.. ముందు వెనక ఆలోచించకుండా పొత్తుకు రెడీ అని ప్రకటించడంతో జనసేనపై టీడీపీలో సానుభూతి పెరిగింది. కష్ట సమయంలో తమకు తోడుగా ఉన్నారు కాబట్టి మరో పది సీట్లు ఎక్కువ ఇచ్చినా ఫర్వాలేదనే ఆలోచన టీడీపీ కార్యకర్తల్లో వచ్చింది. కాకపోతే, అలాంటి సమయంలో తెలంగాణలో పోటీ చేయడం, దారుణంగా దెబ్బతినడంతో.. బేరం మళ్లీ పది సీట్ల నుంచి గానీ మొదలవుతుందా అనే చర్చ జరుగుతోంది.సరే.. సీట్ల షేరింగ్ రెండు పార్టీల మధ్య జరిగే అవగాహనను బట్టి ఉంటుంది. కాని, తెలంగాణలో జనసేన ఓటమిని అధికార పక్షం అంత తేలిగ్గా వదులుతుందా? కచ్చితంగా వదలదు. ఆయన రెండు చోట్ల పోటీ చేసినా గెలవలేదు, తెలంగాణలోనూ అభ్యర్థులను గెలిపించుకోలేదు అనే విమర్శ వస్తుంది. దీనికి జనసేన సిద్ధపడాల్సి ఉంటుంది. అయితే, బీజేపీ మాత్రం ఏ రాష్ట్ర పరిస్థితులు దానివే అంటోంది. తెలంగాణలో ఆదరించకపోయినంత మాత్రాన.. అదే సెంటిమెంట్ ఏపీలోనూ రిపీట్ అవుతుందని చెప్పలేం అంటోంది బీజేపీ.తెలంగాణలో జనసేన ఓటమి ఏపీలో పెద్దగా ప్రభావం చూపించదు అనేది రాజకీయ విశ్లేషకుల అంచనా కూడా. ఎందుకంటే, తెలంగాణలో పవన్ కల్యాణ్ పెద్దగా ప్రచారం చేసింది లేదు. అంత ఎఫర్ట్ కూడా చూపించలేదు. తెలంగాణలో తమ పార్టీ బలం ఏంటో తెలుసు కాబట్టే పవన్ చివరి నాలుగు రోజులు మినహా ప్రచారానికి వెళ్లలేదని అందరికీ తెలుసు. సో, తెలంగాణలో ఓటమిని ఏపీలో పట్టించుకోకపోవచ్చు అనేది ఓ అంచనా. అటు టీడీపీ కూడా ఓటమిని సాకుగా చూసే అవకాశం కనిపించడం లేదు. తెలంగాణ ఎన్నికల్లో జనసేన ఓటమిని టీడీపీ అసలు కన్సిడర్ చేయకపోవచ్చు. ఎందుకంటే, ఏపీలో ఉన్న రాజకీయ వాతావరణమే వేరు. ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదు అనేదే రెండు పార్టీల లక్ష్యం. సో, సీట్ల విషయంలో అంతకు ముందు ఏ ఒపీనియన్‌తో ఉన్నారో, ఇప్పుడూ అలాగే ఉండొచ్చు. పైగా రెండు పార్టీల్లో క్షేత్రస్థాయిలో జరుగుతున్న గొడవలను కూడా పెద్దగా లెక్కచేసే పరిస్థితిలో లేరు. 175 నియోజకవర్గాల్లో ఒకట్రెండు చోట్ల అసంతృప్తులు రగిలినా పెద్దగా పట్టించుకునే పరిస్థితిలో లేవు టీడీపీ అండ్ జనసేన. పైగా ఈమధ్యే పవన్ కల్యాణ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. పార్టీ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడినా.. వారిని వైసీపీ కోవర్టులుగానే చూస్తామని చెప్పేశారు. సో, ఏపీలో టీడీపీ`జనసేన పొత్తు ఎట్టిపరిస్థితుల్లో వీగిపోదనే చెప్పాలి.ఇక్కడ పొత్తు విషయం గురించి కూడా ఓసారి మాట్లాడుకోవాలి. బీజేపీ`జనసేన బంధం తెలంగాణ వరకేనా.. ఏపీలో కూడా కొనసాగుతుందా? ఆమాటకొస్తే.. జనసేన బీజేపీతో పొత్తు కోసం ఎదురు చూడలేదు. బీజేపీనే పొత్తు కోసం జనసేన దగ్గరికి వెళ్లింది. తెలంగాణలో ఒంటరి పోరుకు వెళ్తున్నాం, 32 సీట్లలో పోటీ చేసేందుకు రెడీ అవుతున్నామని చెప్పిన తరువాత బీజేపీ అలర్ట్ అయింది. రెండు పార్టీల మధ్య జరిగిన చర్చల్లో.. బీజేపీ కోసం జనసేననే ఓ మెట్టు తగ్గి 8 సీట్లకు పోటీ చేసింది. జాగ్రత్తగా పరిశీలిస్తే.. జనసేన బీజేపీతోనే ఉంది అని చెప్పుకోడానికి కూడా లేదు. తెలంగాణలో ఎన్నికలు ముగియగానే.. మళ్లీ చంద్రబాబుతో సమావేశమయ్యారు పవన్ కల్యాణ్. పొత్తులో భాగంగా చేపట్టాల్సిన కార్యక్రమాల్లో ఇద్దరు నేతలు తలమునకలయ్యారు. అంటే, పొత్తు తెలంగాణ వరకే అని చెప్పకనే చెప్పినట్టైంది. పైగా బీజేపీనే తమతో కలిసిరావాలి గానీ.. తాము పొత్తు కోసం బీజేపీ దగ్గరకు వెళ్లబోం అనే సంకేతం కూడా పంపినట్టైంది. ఆల్రెడీ తెలంగాణలో జరిగింది అదే. సో, ఏపీలో కూడా బీజేపీనే కాస్త తగ్గి జనసేన దగ్గరకు వెళ్లాల్సి ఉంటుంది. అయితే.. బీజేపీ మాత్రం తమ నిజమైన మిత్రుడు జనసేననే అని చెప్పుకుంటోంది. తెలంగాణ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కాంగ్రెస్‌కు మద్దతిచ్చిందని విమర్శిస్తోంది బీజేపీ. నిజంగా టీడీపీ`జనసేన పొత్తులో ఉంటే.. తెలంగాణలో తమ తో ఎందుకు కలిసి రాలేదని ప్రశ్నిస్తున్నారు.బీజేపీ నేతలు విమర్శిస్తున్నట్టుగా టీడీపీ`జనసేన మధ్య పొత్తులో ఎలాంటి పొరపొచ్చాలు లేవు. టీడీపీ`జనసేన ఫుల్ క్లారిటీతో ఉన్నాయి. ఏపీలో రెండు పార్టీలు ఎలా సహకరించుకుని ముందుకు వెళ్లాలనే దానిపైనే కసరత్తు చేస్తున్నాయి. పైగా రెండు పార్టీల మధ్య ఓట్ షేరింగ్ గురించి కూడా గట్టి చర్చే జరుగుతోంది. ఎట్టిపరిస్థితుల్లో నూ 90 శాతం ఓట్ల షేరింగ్ జరగాల్సిందేననేది రెండు పార్టీల టార్గెట్. తెలంగాణలో అదే మిస్ అయింది. పేరుకే పొత్తు తప్ప బీజేపీ`జనసేన మధ్య ఓట్ షేర్ జరగలేదని చెబుతున్నారు. ఒకవేళ అలా జరిగి ఉంటే.. కూకట్‌పల్లి నుంచి జనసేన తరఫున పోటీ చేసిన అభ్యర్థికి డిపాజిట్ ఎందుకు రాలేదని ప్రశ్నిస్తున్నారు. హైదరాబాద్‌లో జనసేనకంటే బీజేపీకే కొంత బలం ఉందని అందరికీ తెలుసు. అయినా సరే డిపాజిట్ రాలేదంటే.. రెండు పార్టీల మధ్య ఇచ్చిపుచ్చుకోవడాలు జరగలేదనే అర్థం. సో, ఏపీలో ఈ పరిస్థితి రాకుండా చూసుకోవాలనుకుంటున్నారు చంద్రబాబు అండ్ పవన్. పేరుకు మాత్రం పొత్తు పెట్టుకుని, క్షేత్రస్థాయిలో అటు ఓట్లు ఇటు, ఇటు ఓట్లు అటు పడకపోతే మొదటికే మోసం వస్తుంది. చంద్రబాబు`పవన్ కలిస్తే సరిపోదు. గ్రామస్థాయిలో కార్యకర్తలు కలిసి పనిచేయాలి. అలా జరిగినప్పుడే ప్రభుత్వ వ్యతిరేక ఓటు పడుతుంది. ఈ విషయంలో రెండు పార్టీల మధ్య ఇంకాస్త కసరత్తు జరగాల్సి ఉంది.ఓవైపు ఇన్నిసార్లు సమావేశమై చర్చిస్తున్నా.. టీడీపీ`జనసేన మధ్య కొన్ని వ్యవహారాలు ఇంకా ఓ కొలిక్కిరాలేదు. అలాంటిది ఎన్నికలకు ఒకట్రెండు నెలల ముందు బీజేపీ పొత్తులోకి వస్తే పరిస్థి తి ఎలా ఉంటుంది. అసలు, ఆ టైమ్‌కి బీజేపీకి స్పేస్ ఉంటుందా? రెండు పార్టీలు ఇప్పటికే ఉమ్మడి మేనిఫెస్టో రెడీ చేసుకున్నాయి. రేప్పొద్దున సీట్లు పంపిణీ కూడా చకచకా జరిగిపోతుంది. అలాంటిది చివరి నిమి షంలో బీజేపీ వచ్చి చేరితే.. సీట్ల పంపిణీ జరిగేనా? సో, ఓవరాల్‌గా ఇక్కడ తొందరపడాల్సింది బీజేపీనే. పొత్తుకు దూరంగా ఉండదలచుకుంటే.. ఇప్పటి నుంచే కార్యాచరణ రెడీ చేసుకోవాలి.

లేదు.. పొత్తులో చేరతాం అన్నా కూడా ఇప్పటి నుంచే కార్యాచరణ మొదలుపె ట్టాలి. రోజులు, వారాలు గడుస్తున్న కొద్దీ టీడీపీ`జనసేనకు బీజేపీ దూరం కావాల్సి వస్తుంది. ఫైనల్‌గా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నదేంటంటే.. తెలంగాణలో జనసేన`బీజేపీ పొత్తు అక్కడి వరకే. ఏపీలో యథావిధిగా టీడీపీ`జనసేన మధ్య పొత్తు నడుస్తుంది. సో, కలిసి వెళ్లాలా వద్దా అని ఆలోచించుకోవాల్సిందల్లా బీజేపీనే.




# పోలవరంపై కేంద్రం మండిపాటు

ఏలూరు, తెలంగాణ వీణా: పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో ఏపీ ప్రభుత్వం తీరు పై కేంద్రం మండిపడిరది. ప్రాజెక్టు విషయంలో ప్రభుత్వానికి సీరియస్‌నెస్ లేదని వ్యాఖ్యానించింది. వద్దన్నా నీరు నింపుతున్నారని, కాఫర్‌డ్యాం కొట్టుకుపోతే ఎవ రు బాధ్యులని నిలదీసింది. మరో 15 రోజుల్లో తిరిగి సమావేశం కావాలని, అప్పటికి నిర్దేశించిన అంశాల్లో కొన్ని పూర్తిచేసుకుని రావాలని ఆదేశించింది. పోల వరం ప్రాజెక్టు నిర్మాణ అంశాలపై మంగళవారం కేంద్ర జలశక్తిశాఖ కార్యదర్శి దేబశ్రీ ముఖర్జీ కేంద్ర జలశక్తి మంత్రి సలహాదారు వెదిరె శ్రీరామ్ సమావేశం నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ నుంచి జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్‌సీ నారాయణరెడ్డి, పోలవరం సీఈ సుధాకర్‌బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏపీ తీరుపై దేబశ్రీ ముఖర్జీ ఆగ్రహం వ్యక్తం చేశారు. గైడ్‌బండ్ కుంగడానికి బాధ్యత ఎవరిదో ఎందుకు నిర్ధారించలేదని ప్రశ్నించారు. ఈ ప్రాజెక్టు ఎప్పటికి పూర్తిచేయాలనుకుంటున్నారో చెప్పాలంటూ ప్రశ్నించారు. 2024 జూన్ నాటికి పూర్తిచేయాలని తమ ఉద్దేశమని ఏపీ అధికారులు చెప్పారు.పోలవరం అంశాలపై ఆంధ్రప్రదేశ్ అధికారులకు ఎన్నిసార్లు లేఖ రాసినా స్పందన లేదని ప్రాజెక్టు అథారిటీ సీఈఓ శివనందన్ కుమార్ సమావేశంలో తెలిపారు. ప్రాజెక్టులో నీళ్లు ఖాళీచేయాలని తాము ఎన్నిసార్లు లేఖ రాసినా పట్టించుకోలేదని ఆయన తెలిపారు. ఇప్పటికే ఎగువ కాఫర్‌డ్యాం తీవ్ర సీపేజీ సమస్యతో కొట్టుకుపోయేలా ఉందని, కాఫర్‌డ్యాం కొట్టుకుపోతే ఎవరు బాధ్యులని అని దేబశ్రీ నిలదీశారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు తొలి దశ సవరించిన అంచనా వ్యయాన్ని ఆమోదించే ప్రక్రియను కేంద్రం వేగవంతం చేసింది. తొలి దశ సవరించిన అంచనా వ్యయం రూ.31,625.36 కోట్లుగా ఖరారు చేస్తూ కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) పంపిన ప్రతిపాదనను మదింపు చేసి సోమవారం కేంద్ర జల్ శక్తి శాఖకు నివేదిక ఇస్తామని రివైజ్డ్ కాస్ట్ కమిటీ (ఆర్‌సీసీ) ఛైర్మన్ ఏఎస్ గోయల్ మంగళవారం తెలిపారు.ఆ నివేదిక ఆధారంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన ఏర్పాటైన ప్రాజెక్ట్ ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు (పీఐబీ)కి కేంద్ర జల్ శక్తి శాఖ ప్రతిపాదన పంపుతుంది. పీఐబీ ఆమోద ముద్ర వేస్తే సవరించిన అంచనా వ్యయం మేరకు పోలవరం తొలి దశ పనులకు తాజా ధరల మేరకు కేంద్రం నిధులు మంజూరు చేస్తుంది. సీడబ్ల్యూసీ ఆమోదించిన ప్రకారం పోలవరం ప్రాజెక్టు తొలి దశ సవరించిన అంచనా వ్యయం రూ.31,625.36 కోట్లని, ఇందులో రూ.16,119.56 కోట్ల పనులు ఇప్పటికే పూర్తయ్యాయని పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) సభ్య కార్యదర్శి రఘురాం వివరించారు. ప్రాజెక్టులో రూ.15,505.80 కోట్ల విలువైన పనులు మిగిలాయని తెలిపారు. తొలి దశ పనులకు రూ.12,911.15 కోట్లు మంజూరు చేసేందుకు జూన్ 5న కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అంగీకరించారని ఆ శాఖ ప్రధాన సలహాదారు రిచా మిశ్రా గుర్తు చేశారు. తొలి దశ పనుల పూర్తికి మంత్రి ఆమోదించిన వ్యయంకంటే అదనంగా రూ.2,594.65 కోట్లు అవసరమని సీడబ్ల్యూసీ తేల్చిందన్నారు. తొలి దశ పనులకు 2013?14 ధరల ప్రకారం ఎంత అవసరం, 2017?18 ధరల ప్రకారం ఎంత అవసరమన్నది మరింత విపులంగా శుక్రవారంలోగా నివేదిక ఇవ్వాలని సీడబ్ల్యూసీని కోరారు.



# తిరుమలలో అన్నప్రసాదం...విమర్శలు

తిరుమల, తెలంగాణా వీణా: తిరుమల తిరుపతి దేవస్థానం మరో వివాదంలో చిక్కుకుంది. టీటీడీ వెంగమాంబ అన్నదాన సత్రంలో నాసిరకం బియ్యంతో చేసిన ప్రసాదాలు పెట్టారని భక్తులు నిరసనకు దిగారు. అందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపుతోంది. అన్నప్రసాద సముదాయంలో భక్తులకు వడ్డించే అన్నం ఉడకలేదంటూ కొందరు భక్తులు ఆరోపించారు. టీటీడీ సిబ్బందిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. వైరల్ గా మారిన వీడియోపై టీటీడీ స్పందించి, విచారణ చేపట్టి వివరణ ఇచ్చింది.తిరుమల పుణ్యక్షేత్రానికి ప్రతిరోజూ వేలాది మంది భక్తులు వస్తుంటారు. ఇలా వచ్చిన భక్తులు మహాప్రసాదంగా భావించి మాతృశ్రీ వెంగమాంబ అన్నదాన సత్రంలో భోజనం స్వీకరిస్తుంటారు. వెంగమాంబ అన్నదాన సత్రంలో మొత్తం నాలుగు హాల్స్ ఉండగా, ఒక దఫాలో దాదాపు 4 వేల మంది భోజనం (మహా ప్రసాదం) స్వీకరించే అవకాశం ఉంది. ఇలా ఒక్క రోజుకి మొత్తం నలభై వేలనుండి యాభై వేలమందికిపైగా భక్తులు ఇక్కడ అన్నప్రసాదం స్వీకరిస్తుంటారు. గత కొంత కాలంగా అన్నదానంపై అనేక విమర్శలు వస్తున్నాయి. గతంలో నాణ్యత లేని బియ్యంతో భక్తులకు అన్నం తయారు చేసి వడ్డిస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. గత వారం కార్తీక దీపం రోజు అన్నదానంలో భుజించిన భక్తులు అన్నం సరిగ్గా లేదంటూ సోషల్ మీడియా వేదికగా ఆరోపించారు. ఏపీకి చెందిన దాదాపు 17 మంది భక్తబృందం అన్నదాన సత్రం మహాప్రసాదం స్వీకరించేందుకు వెళ్ళిన సమయంలో అన్నం సరిగ్గా ఉడకకుండానే భక్తులకు వడ్డించేస్తారా అంటూ భక్తులు నిరసన తెలిపారు. అక్కడే ఉన్న టీటీడీ సిబ్బందిని చొక్కా పట్టుకుని నిలదీసి టీటీడీ ఉన్నతాధికారులు వచ్చి వెంటనే సమాధానం చెప్పాలంటూ డిమాండ్ చేశారు. ఈ ఒక్కసారికి వదిలేయమంటూ పొరపాటు జరిగిందని వదిలేయమంటూ భక్తులను సిబ్బంది వేడుకున్నారు. ఈ ఘటనకు సంబంధించిన ఓ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఓ రాజకీయ పార్టీ ఈ వీడియోను పోస్టు చేసింది. ఇప్పటికే ఈ ఘటనపై టీటీడీ డిప్యూటీ ఈవో రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగుతుంది. ఇందుకు గల కారణాలపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతున్నామని చెప్పారు.మహాప్రసాదం (భోజనం) సరిగాలేదని వీడియో వైరల్ కావడంపై టీటీడీ స్పందించింది. ఇది కేవలం రాజకీయ కోణంలో కొందరు కావాలనే ఆరోపణలు చేస్తున్నారని టీటీడీ కొట్టి పడేసింది. అన్నప్రసాదంలో నాణ్యత లోపంపై టీటీడీ ఛైర్మెన్ భూమన కరుణాకర్ రెడ్డి స్పందించారు. కొందరు భక్తులు అన్నప్రసాదం బాగాలేదని చెప్పడం తమ దృష్టికి వచ్చిందని, బియ్యంలో నాణ్యత లోపంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామన్నారు. అన్నప్రసాదం మొదలు పెట్టినప్పటి నుంచి ఇప్పటివరకు ఇలాంటిది జరగలేదన్నారు. అదే సమయంలో మరో 700 మంది భక్తులు అన్నప్రసాదాని స్వీకరించారని, ఆ భక్తులకు లేని ఇబ్బంది మిగిలిన భక్తులకు ఎందుకు కలిగిందో అర్థం కావడం లేదన్నారు. ఇతర భక్తులను కొంత మంది రెచ్చగొట్టడం, అక్కడ పని చేసే సిబ్బంది తాగుబోతులని ఆరోపించడం బాధాకరం అన్నారు. రాజకీయ కోణంలో అన్నదాన సత్రంపై కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని భూమన చెప్పారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
బుధవారం 06,12,2023
04
జనరల్
NEWS

# ఎస్డీఆర్ఎఫ్ నిధుల్లో ఏపీకి 450 కోట్లు రిలీజ్




తెలంగాణ వీణ, న్యూఢిల్లీ : మిగ్‌జాం తుఫాన్ వల్ల తమిళనాడు, ఏపీలో వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. ఆ రెండు రాష్ట్రాల్లో భారీ స్థాయిలో నష్టం జరిగింది. పంట పొలాల్లోకి నీరు చేరడంతో నష్టం భారీగా ఉండే అవకాశాలు ఉన్నాయి. ఎస్డీఆర్ఎఫ్ నిధులను రెండు రాష్ట్రాలకు విడుదల చేయాలని కేంద్ర హోంశాఖను ప్రధాని మోదీ ఆదేశించినట్లు ఇవాళ కేంద్ర మంత్రి అమిత్ షా తెలిపారు. ఆయన తన ట్విట్టర్‌లో ఈ విషయాన్ని వెల్లడిరచారు. ఎస్డీఆర్ఎఫ్ నిధుల్లో ఏపీకి 493 కోట్లు, ఏపీలో 450 కోట్లు రిలీజ్ చేయనున్నట్లు ఆయన తన ట్వీట్‌లో చెప్పారు. అయితే రెండు రాష్ట్రాలకే ఇప్పటికే తొలి ఇన్‌స్టాల్మెంట్‌ను రిలీజ్ చేసినట్లు వెల్లడిరచారు. గడిచిన 8 ఏండ్లలో చెన్నైలో వరదలు రావడం ఇది మూడవసారి. అధిక వర్షాల వల్ల మెట్రో నగరాల్లో `ఆకస్మికంగా వరదలు వస్తున్నాయని అమిత్ షా అన్నారు.కలకలం రేపుతున్న శర్మిష్ట బుక్...విశ్లేషణ)

ప్రణబ్ ముఖర్జీ జీవితంపై ఆయన కూతురు శర్మిష్ఠ రాసిన పుస్తకం జాతీయ రాజకీయాల్లో దుమారం రేపుతోంది. తాను ప్రధాని కాకుండా సోనియాగాంధీ అడ్డుపడ్డినట్లు ప్రణబ్ ముఖర్జీ తనతో చెప్పారని శర్మిష్ఠ ఈ పుస్తకంలో రాశారు. పదవినే ఆశించనపుడు, అసంతృప్తే ఉండదని తన తండ్రి చెప్పినట్లు శర్మిష్ట రాశారు.. అలాగే రాహుల్‌గాంధీ రాజకీయంగా పరిణతి చెందలేదనీ, ఆయన పార్లమెంటుకు రెగ్యులర్‌గా రాకపోవడంపై తన తండ్రికి నచ్చకపోయేదన్నారు.దివంగత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, తన తండ్రికి గురించిన విషయాలతో ఆయన కూతురు శర్మిష్ట ముఖర్జీ పుస్తకం రాశారు. ప్రణబ్ డైరీ, ఆయన తనతో చెప్పిన విషయాల ఆధారంగా శర్మిష్ట ముఖర్జీ 'ఇన్ ప్రణబ్, మై ఫాదర్: ఏ డాటర్ రిమెంబర్స్' బుక్‌లో కీలక విషయాలు వెల్లడిరచారు. ఈ పుస్తకంలోని విషయాలు ప్రస్తుతం సంచలనంగా మారుతోంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గురించి తన తండ్రికి ఉన్న అభిప్రాయాలను పంచుకున్నారు. రాహుల్ గాంధీకి నెహ్రూ`గాంధీ అహంకారం వచ్చినప్పటికీ, వారి రాజకీయ చతురత రాలేదని పేర్కొన్నట్లు ప్రణబ్ కూతురు వెల్లడిరచారు. ఆయనకు రాజకీయ పరిపక్వత లేదని డైరీలో రాసుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ గురించి శర్మిష్ట ముఖర్జీ సంచలన విషయాలు వెల్లడిరచారు. ప్రణబ్ ముఖర్జీకి, మోడీకి ఉన్న సంబంధాల గురించి వెల్లడిరచారు. ప్రధాని మోడీతో, ప్రణబ్ ముఖర్జీకి విచిత్రమైన సంబంధం ఉందని, మోడీ ఎప్పుడూ ప్రణబ్ ముఖర్జీ కాళ్లకు నిజాయితీతో నమస్కరించేవారని చెప్పారు.ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంలో తన విధులు, బాధ్యతల గురించి స్పష్టంగా ఉండేవారని, మోడీ, తన తండ్రి వేర్వేరు సిద్ధాంతాలకు చెందిన వారైనప్పటికీ, పాలనలో తాను జోక్యం చేసుకోనని చెప్పినట్లు ఆమె వెల్లడిరచారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి కాకముందు నుంచి వీరిద్దరి మధ్య సంబంధం ఉండేదని ఆమె తెలిపారు.ప్రధాని మోడీ అప్పుడు ఒక సాధారణ పార్టీ కార్యకర్తగా వివిధ కార్యకలాపాల కోసం ఢల్లీకి వచ్చేవాడినని, ఉదయం ప్రణబ్ ముఖర్జీ మార్నింగ్ వాక్ వెళ్లే సమయంలో కలిసేవాడినని, తాను ఎల్లప్పుడు ప్రణమ్ పాదాలకు నమస్కరించేవాడిని'' అని ప్రధాని మోడీ చెప్పారని శర్మిష్ట అన్నారు. ప్రణబ్ డైరీలో ఇది ఓ ఆసక్తికరమైన విషయమని అనుకున్నానని చెప్పారు.గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ ఉన్న సమయంలో రాష్ట్రపతిని కలిసేందుకు వచ్చినప్పుడు ప్రణబ్ ముఖర్జీ కీలక విషయాన్ని వెల్లడిరచారు. 'అతను కాంగ్రెస్ ప్రభుత్వం, దాని విధానాలపై తీవ్ర విమర్శకుడు, కానీ వ్యక్తిగతంగా ఎప్పుడూ నా పాదాలను తాకుతాడు, ఇది తనకు ఆనందాన్ని ఇస్తుంది, ఎందుకో నాకు అర్థం కాదు' అని ప్రణబ్ ముఖర్జీ రాశారని శర్మిష్ట చెప్పారు.రాష్ట్రపతి, ప్రధాన మంత్రి సంబంధాలు కేవలం వ్యక్తిగత సంబంధంపై నిర్మించబడలేదని, రాష్ట్రపతిగా ఎన్నికైన ప్రభుత్వంలో జోక్యం చేసుకోకుండా ఉండాల్సిన బాధ్యత కూడా తనపై ఉందని ప్రణబ్ విశ్వసించారని ఆయన కూతురు తెలిపారు. ప్రజలు మీకు అధికారం ఇచ్చారని, మీ పాలనలో జోక్యం చేసుకోనని, కానీ ఏదైనా రాజ్యాంగపరమైన విషయంలో సాయం కావాలంటే నేను ఉంటానని ప్రణబ్ చెప్పినట్లు మోడీ తనతో వెల్లడిరచారని శర్మిష్ట తెలిపారు. 2009 సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తాను సంకీర్ణ ప్రభుత్వానికి అనుకూలం కాదని చెప్పిన ఘటనను తన తండ్రి డైరీలో పేర్కొన్నారని ఆమె వెల్లడిరచారు. 2004`2014 వరకు ప్రణబ్, రాహుల్ గాంధీల మధ్య పెద్దగా కలుసుకోలేదని వెల్లడిరచారు. ''రాహుల్ చాలా మర్యాదగా ప్రవర్తిస్తారు, అనేక ప్రశ్నలు అడుగుతారు, కానీ రాజకీయాల్లో ఆయన పరిణతి సాధించలేదు, 2013 జూలైలో ఓసారి మా ఇంటికి వస్తే ముందుగా కేబినెట్‌లో చేరి అనుభవం తెచ్చుకోవాలని చెప్పానని, అయితే ఆయన నా సలహాను వినిపించుకోలేదు.'' అని ప్రణబ్ డైరీలో రాసుకున్నారు.రాహుల్ గాంధీ రాజకీయ భవిష్యత్తు గురించి ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ వంటి దోషులను కాపాడేందుకు 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ని కాంగ్రెస్ అధినేతగా ఉన్న రాహుల్ గాంధీ చింపేసి చెత్తబుట్టలో పడేసిన తీరుపై ప్రణబ్ ముఖర్జీ కలత చెందినట్లు శర్మిష్ట ముఖర్జీ అన్నారు. రాహుల్ గాంధీ రాజకీయంగా పరిపక్వతతో లేరని తన తండ్రి చెప్పినట్లు వెల్లడిరచారు. అతను అవగాహన లేకుండా ఉన్నారని ప్రణబ్ భావించారని ఆమె తెలిపారు. గాంధీ`నెహ్రూల అహంకారమంతా రాహుల్ గాంధీకి వచ్చింది, కానీ వారి రాజకీయ చతురతే ఆయనకు అబ్బలేదని డైరీలో రాసుకున్నారని పుస్తకంలో పేర్కొన్నారు.2014 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరపరాజయం తర్వాత రాహుల్ గాంధీ తరుచుగా పార్లమెంట్‌కి గైర్హాజరు కావడం పట్ల ప్రణబ్ ముఖర్జీ అసంతృప్తితో ఉండేవారని శర్మిష్ట తెలిపారు. సోనియాగాంధీని ప్రధాని చేయాలనే ఆశలు తనకు లేవని ప్రణబ్ ఓ జర్నలిస్టుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారని ఆమె చెప్పారు. 2004లో సోనియాగాంధీ ప్రధాని పీఠం వద్దన్న తర్వాత తన తండ్రి ప్రణబ్‌తో పాటు మన్మోహన్ సింగ్ పేర్లు వినిపించాయని, ప్రధాని మంత్రి పదవి వద్దని, మన్మోహన్ సింగ్ ప్రధాని అవుతారని తనకు చెప్పినట్లు తన తండ్రి చెప్పినట్లు శర్మిష్ట తెలిపారు.

# ప్రొపల్షన్ మాడ్యూల్‌ని విజయవంతంగా మళ్లీ భూ కక్ష్యలోకి..

**ఇస్రోకి అభినందనలు తెలిపిన ప్రధాని మోదీ**



తెలంగాణ వీణ, న్యూఢిల్లీ : చంద్రుడి దక్షిణ ధ్రువంపై పరిశోధనలే ధ్యేయంగా భారత్ ప్రవేశపెట్టిన చంద్రయాన్ ? 3 విషయంలో ఇస్రో మరో రికార్డు క్రియేట్ చేసింది. చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశపెట్టిన ప్రొపల్షన్ మాడ్యూల్ ని విజయవంతంగా మళ్లీ భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. అయితే ఈ ప్రయోగాన్ని మొదట అనుకోలేదని ఇస్రో సైంటిస్టులు తెలిపారు.చంద్రుడి ఉపరితలంపై ప్రయోగాలకోసం పంపిన ఈ మూన్ మిషన్ తాజా రికార్డు మరింత లోతుగా ప్రయోగాలు చేయడానికి ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. జాబిల్లిపై నమూనాలు సేకరించి అక్కడ నుంచి తిరిగి వచ్చే మిషన్ కోసం ప్రణాళికలు రూపొందించేందుకు ప్రొపల్షన్ మాడ్యూల్లోని అదనపు సమాచారం ఉపయోగపడుతుందని చెబుతున్నారు.ఈ ఏడాది జులై 14న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి చంద్రయాన్`3 మిషన్‌ను ఇస్రో ప్రయోగించింది. అది విజయవంతం కావడంతో ప్రొపల్షన్ మాడ్యుల్, ల్యాండిరగ్ మాడ్యుల్ వేరయ్యాయి. ఆగస్టు 23న జాబిల్లిపై ల్యాండర్ విజయవంతంగా దిగింది. ల్యాండిరగ్ మాడ్యుల్‌లోని విక్రమ్ ల్యాండర్, ప్రజ్ఞాన్ రోవర్ అక్కడ 15 రోజులు పరిశోధనలు కొనసాగించి తరువాత నిద్రాణ స్థితిలోకి చేరుకున్నాయి.

# తెలంగాణ భగత్ సింగ్ మన నారాయణ రావు పవార్

**`నిజాంను అంత మొందించాలని ఉస్మాన్ అలిఖాన్ పై బాంబు దాడి చేసిన ధీరుడు**
**`నేడు ఆయన వర్ధంతి.**



నారాయణ రావు పవార్ ఈయనే తెలంగాణ భగత్ సింగ్. రజాకార్ల ఆగడాలను అరికట్టాలంటే..నిజాంను అంత మొందించాలని ఉస్మాన్ అలిఖాన్ పై బాంబు దాడి చేసిన ధీరుడు. నారాయణ రావు పవార్ 1926, అక్టోబరు3న వరంగల్లులో జన్మించారు. నాలుగేళ్ల వయసులోనే తల్లిని కోల్పోయాడు..ఈయన తండ్రి పండరీనాథ్ బీదర్ జిల్లా నుంచి వరంగల్ కు వలస వచ్చాడు. పవార్ ప్రాథమిక చదువంతా వరంగల్ లోనే జరిగింది. ఎనిమిదో తరగతిలో ఉండగానే ఆర్య సమాజానికి దగ్గరయ్యాడు. పండిత్ రుద్రదేవ్, పండిరత్ నరేంద్రజీలను తన గురువులుగా ప్రకటించు కున్నాడు.1944 లో ఇంటర్ పాసై లా కోర్సు చేయాలని అందులో చేరిన ఆర్థిక పరిస్థితుల కారణంగా దాన్ని కొనసాగించలేదు. రేషన్ డిపార్ట్ మెంటులో ఎన్యుమరేటర్ గా చేరి కొంత ఆర్థికంగా నిలదొక్కుకొని లా కోర్సు చేయడానికి హైదరాబాద్ వెళ్లాడు. ఇతను ఎనిమిదవ తరగతిలో వుండగానే ఆర్య సమాజంతో సంబంధాలుండేవి. ఆర్య సమాజానికి చెందిన పండిత రుద్రదేవ్, పండిత నరేంద్రదేవ్ లు ఈయనకి గురువులు. వారితో కలసి అప్పట్లో మత మార్పిడులను అడ్డుకునేవారు. రాత్రి పూట హరిజన బస్తీలలో బడులు నడిపి వారి పిల్లలకు విద్య గరిపే వారు. నారాయణ రావు హైదరాబాదుకు వచ్చింతర్వాత కొంత మంది యువకులను చేరదీసి ''యువ క్రాంతి దళ్'' ఏర్పాటు చేశారు. దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ సలహాదారుగా వుండి కొంత ఆర్థిక సహాయం కూడా చేసేవారు. ఆ విధంగా ఆర్య సమాజ కార్యక్రమాలలో పాల్గొంటూ న్యాయవాద విద్యను కొనసాగించాడు. 1946 లో ఒకసారి దారుస్సలాం మైదానంలో మహమ్మద్ అలీ జిన్నా ప్రసంగాన్ని విన్నాడు. రెచ్చగొట్టే అతని మాటలు జీర్ణించుకోలేక పోయాడు. ఏదైనా సాహసం చేయాలని అపుడే నారాయణరావు మిత్ర బృందం నిర్ణయించుకున్నది . . కాని ఏది? అనే స్పస్టత లేదు. ''లా'' కోర్సులో భాగంగా ప్రతి రోజు హైకోర్టులో జరిగే వకాలత్ కోర్సులకు వెళ్లేవాడు. ఒకనాడు వకాలత్ కోర్సుకు వెళుతుండగా నారాయణ రావు మిత్రుడు వకాలత్ క్లాసులు ఎలా వుంటాయో చూడాలని వెంట వచ్చాడు. అలా వారు వెళుతుండగా నయాపూల్ వంతెన వద్ద పోలీసులు వాహనాల రాకపోకలను ఆపేశారు. ప్రతి రోజు నిజాము నవాబు దారుల్ షిఫాలోని తన తల్లి సమాధిని దర్శించుకోడానికి వెళ్లివస్తుంటాడు. ఆ సమయాలలో పోలీసులు వాహనాల రాకపోకలను ఆపేస్తారు. నిలబడి వున్న నారాయణ రావు మిత్రబృందం కారులో వెళుతున్న నిజామును చూశారు. అప్పుడు మిత్రబృందంలోని ఒకడు అనాలోచితంగా, హఠాత్తుగా తన మిత్రులతో నిజామును చంపేస్తె అని అన్నాడు. ఆతరువాత ఆసంగతి గురించి ఎవరు మాట్లాడుకోలేదు. కొన్ని రోజుల తర్వాత మిత్రుడు బాలకిషన్ ఆ రోజు అనుకున్నట్లు నిజామును చంపాలని నిర్ణయించుకున్నట్లు నారాయణ రావుకు చెప్పాడు. అందరు సరేననుకొని ప్రణాళికను రూపొందించుకున్నారు. వీరందరూ సుభాష్ చంద్ర బోస్ ఉపన్యాసాలను శ్రద్ధగా చదివేవారు. అందులో అతని నినాదం మీరు మీ రక్తాన్ని వ్వండి..నేను మీకు స్వాతంత్రం ఇస్తాను..అన్న మాటలు వీరందరినీ ఉద్రూతలూగించింది. దాంతో మిత్రులందరు, బాంబులేసి నైజామును చంపాలని, ప్రాణ త్యాగానికైనా సిద్ధపడాలని నిర్ణయించుకున్నారు.నారాయణ రావు, పండిత విశ్వనాథ్ బొంబాయి వెళ్లి బాంబులు కొనాలని బయలు దేరారు. మార్గమధ్యంలో షోలా పూర్ వద్ద లక్ష్మణ రావు బాపూజీ వీరికి కనబడ్డాడు. అప్పటికే లక్ష్మణ రావు ప్రముఖ క్రిమిల్ లాయరు. బాంబు లెందుకని లక్ష్మణ రావు అడుగగా రజాకార్లను చంపడానికని అబద్ధం చెప్పారు. దాంతో అతను నిజామునె ఎందుకు చంప కూడదు? అని సూటిగా అన్నాడు. దాంతో వీరు అసలు సంగతి చెప్పేసారు. దాంతో లక్ష్మణ రావు వీరికి ఆరు వందల రూపాయలిచ్చి జాగ్రత్తలు చెప్పి పంపాడు. బొంబాయిలో రెండు బాంబులు కొని తిరుగు ప్రయాణంలో లక్ష్మణ రావును షోలాపూర్లో కలిసి రెండు రివ్వార్లను అడిగి తీసుకున్నారు. బాంబులు విఫలమైతె రివాల్వర్ తో పని కానిచ్చాలని వీరి పథకం. చివరకు మూడు విషం సీసాలను కూడా అడిగి తీసుకున్నారు. మొదటి రెండు పథకాలు విపలమైతె మూడో మార్గంగా విషం తీసుకుని చావాలని వీరి పథకం.హైదరాబాద్ వచ్చి వివరంగా ఒక ప్రతిజ్ఞా పత్రాన్ని తయారు చేశారు. వీరు నిజాంను ఎందుకు చంపాలను కున్నది? దాని సారాంశం ఒక పత్రంలో రాసి, ఆరాసిన నకలును నారాయణ స్వామి వద్ద వుంచారు. పథకం అమలు చేసిన రోజు నారాయణ స్వామి బెజవాడ వెళ్లి ఆనకలు పత్రాన్ని, ముగ్గురు మిత్రులు కలిసి తీసుకున్న పోటోను, పత్రికల వారికి, రేడియో వారికి అందజేయాలని ముందె నిర్ణయించుకున్నారు. ప్రతిజ్ఞా పత్రంపై ముగ్గురు మిత్రులు..అనగా నారాయణ రావు పవార్ జగదీష్, గండయ్య తమ రక్తంతో సంతకం చేశారు. డిసెంబరు నెల నాల్గవ తారీఖు 1947 సాయంకాలం నాలుగు గంటల సమయం.. కింగ్ కోటి రోడ్డు, నిజాం నివాసంముందు. రోడ్డు పై ముగ్గురు మిత్రులు దూర దూరంగా అక్కడక్కడా నిలబడాలి, మొదటి వ్యక్తి విఫలమైతే రెండో వాడు పని కానిచ్చాలి, అక్కడా తప్పితే మూడో వాడు పథకాన్ని అమలు కానివ్వాలి. ఇది వారి పథకం. కింగ్ కోఠి రోడ్డులో ప్రతి చౌరస్తా వద్ద ఒక పోలీసు మరొక జవాను ఉన్నారు. కానిస్టేబుల్ ట్రాపిక్ ను నియంత్రిస్తే జవాను ఆచుట్టు పక్కల తిరుగుతున్న జనాలపై నిఘా పెడుతున్నాడు. నారాయణ రావు గల్లీలోంచి రోడ్డు పైకి వచ్చి తన సైకిల్ను గోడకు ఆనించాడు. ఇది జవాను గమనించాడు. అప్పటికే నిజాము కారు రెండో కానిస్టేబులు వద్దకు వచ్చింది. ఇంతలో నారాయణరావు సంచిలో నుండి బాంబును బయటి తీసి దాని 'పిన్' లాగి నిజాం వస్తున్న కారు పైకి విసిరాడు. అది పెద్ద శబ్దంతో పేలి పోయింది. అది పడ్డ ప్రదేశంలో పెద్ద గొయ్యి ఏర్పడిరది. ముగ్గురు సాధారణ పౌరులు తీవ్ర గాయ పడగా ఒక చిన్న పిల్ల అక్కిడికక్కడే మరణించింది. కారు మాత్రం తప్పించు కుంది. నారాయణ రావు జేబులో చేయి పెట్టి రివాల్వర్ తీసే లోపె జవాను వచ్చి అతని చెయ్యి పట్టుకున్నాడు. అతను విషం మింగే అవకాశం కూడా లేదు. బాంబు శబ్దం విన్న మిగతా ఇద్దరు పథకం సఫలం అయిందని అక్కడి నుండి తప్పుకున్నారు. లేక పోతే నిజాముకు ఇదే ఆఖరి రోజు అయ్యేది.నారాయణ రావును పోలీసులు చుట్టుపక్కల వున్న ప్రజలు విచక్షణా రహితంగా కొట్టారు. ఒకడు రాయితో మూతి మీద కొట్టగా పళ్ళు రాలి పోయాయి. బాంబు పేలిన ప్రాంతంలో ఒక డాక్టర్ ఇల్లు ఉంది. నిజాం కారు డ్రవర్ తెలివిగా కారును ఆ ఇంటి లోనికి పోనిచ్చాడు. నారాయణ రావు బాంబు వేస్తున్నపుడు మొదట చూసిన వ్యక్తి ఆ డాక్టర్ ఇంటి వాచ్ మాన్. అతను అరబ్బువాడు. వాడు నారాయణ రావును తన మొలలో వున్న బాకు తీసి చంప బోయాడు. అక్కడున్న ఇనస్పెక్టర్ చేయి అడ్డం పెట్టి ఇప్పడే చంపొద్దు...రహస్యాలు రాబట్టాలి అని వారించాడు. అతని చేతికి గాయం అయింది. కోర్టు విచారణలో కూడా ఈ అరబ్బు కాపలాదారుడే మొదటి సాక్షి. పోలీసు స్టేషనులో విచారణ సమయంలో నారాయణ రావుని నీవు హిందువువా మిస్లిం వా, నీ పేరేమిటని అడగ్గా హిందు, ముస్లిం తేడా తెలియకుండా వుండ డానికి తన పేరు బాబు అని అన్నాడు. కాని పోలీసులు నారాయణ రావు బట్టలన్నీ వూడ దీసి అతను హిందువని నిర్ధారించారు. ఇంతలో నైజామ్ ప్రధాని మీర్ లాయక్ అలి అక్కడికి వచ్చి నారాయణ రావును ద్దేసించి నిన్ను ఎవరు పంపారు, రాజ కుటుంబీకులా లేక సర్దార్ పటేలా అని ప్రశ్నించాడు. దానికి నారాయణ రావు తనే స్వయంగా ఈ పనికి పూనుకున్నానని చెప్పాడు. అలా రెండు రోజులు పలు రకాలుగా చిత్ర హింసలు పెట్టారు పోలీసులు. ఆ మరు దినం ఎదురు సెల్ గదిలో గండయ్య ఉన్నాడు. అతను అద్దెకు తీసుకున్న సైకిల్ పైన వున్న పేరును బట్టి దాని ఆధారంతో పోలీసులు గండయ్యను అరెస్ట్ చేశారని ఆ తర్వాతి తెలిసింది. పోలీసులు వరంగల్లు వెళ్లి నారాయణ రావు ఇంటిని శోధించారు. నారాయణ రావు తండ్రి తన కొడుకు అంత సాహసికుడు కాదన్నాడు. నిజ నిర్ధారణకు, అతడిని హైదరాబాదు తీసుకొచ్చి ఖైదీని చూపగా అతడు తన కొడుకే నని ఒప్పుకున్నాడు. ఆ తండ్రి తన కొడుకు ఇంత పనిచేశాడని కోప్పడలేదు, కొట్టలేదు, అసహ్యించు కోలేదు. కొడుక్కి అంతా మంచి జరుగు తుందని, దేవుడు రక్షిస్తాడని, ధైర్యం చెప్పాడు కొడుక్కు. నారాయణ రావు తన కేసును వాదించ డానికి ఏ వకీలును నియమించుకోలేదు. తన కేసును తనే వాదించు కున్నాడు. విచారణ సమయంలో నారాయణ రావు తండ్రి వచ్చి నప్పుడు మిఠాయి తెచ్చి ఇచ్చే వాడు. ధైర్యం చెప్పేవాడు. నారాయణ రావు విచారణ సందర్భంలో తను తయారు చేసుకున్న ప్రతిజ్ఞా పాటాన్ని మళ్లీ, మళ్ళీ చెప్పేవాడు. నారాయణ రావు తండ్రి తనయుడి విడుదల కొరకు, పండరి నాథుడు విఠల్ దేవునికి మొక్కుకొని జుట్టు, గడ్డం, మీసాలు పెంచి సాధువులా జీవించాడు. చివరకు అత్యున్నత న్యాయస్థానం నారాయణ రావు పవార్ కు ఉరి శిక్ష విధించింది. అపుడు నారాయణ రావు పవార్ గర్వంగా ''సర్ కటా సక్తే హై లెకిన్ ఝుక సక్తే నహీ'' అనిపండిత రాం ప్రసాద్ బిస్మిల్ల కవిత చరణాలను బిగ్గరగా పాడుకున్నాడు.1948 సంవత్సరం, సెప్టెంబరు 17 న నిజాము నవాబు వల్లబాయి పటేల్ ముందు లొంగిపోగా, హైదరాబాద్ స్టేట్ స్వతంత్ర భారత్ లో విలీనం అయి పోయింది. హైదరాబాద్ సంస్థానం విముక్తి తర్వాత మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె.ఎన్.చౌదరి వారి ఉరిశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చాడు. కాని వివిధ సంస్థల ఆందోళనతో 1949 ఆగస్టు 10న జనరల్ చౌదరి వీరిని విడుదల చేశారు. నారాయణరావు పవార్ 85 యేళ్ళ వయసులో హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో, 2010, డిసెంబర్ 8 న కన్నుమూసాడు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజే కెసిఆర్ పై ఫిర్యాదు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువు దీరిన రోజే మాజీ సీఎం కేసీఆర్‌కు షాక్ తగిలింది. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో జరిగిన అవినీతి పై సమగ్ర దర్యాప్తు జరి పించాలని తెలంగాణ హైకోర్టు న్యాయవాది రాపోల్ భాస్కర్ ఏసీబీకి ఫిర్యాదు చేశారు.మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, పోలవరం కాంట్రాక్టర్ మెఘా కృష్ణారెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు.తాగు, సాగు నీటి ప్రాజెక్టు పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు లో భారీగా ఆర్థిక అవతవ కలు జరిగాయని, నకిలీ ఎస్టిమేషన్ల ద్వారా వేలాది కోట్ల ప్రజాధనం దోపిడీకి గురైందని ఆరోపించారు.తెలంగాణ ప్రాంతంలోని ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్, వరంగల్, నల్గొండ, రంగారెడ్డి జిల్లాలకు తాగునీరు, సాగునీరు అందించేందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్ణయం జరిగిందన్నారు.మొత్తం ప్రాజెక్టు పనులు 7 లింకుల కింద 228 ప్యాకేజీలు నాటి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అయితే పనులు జరుగు తున్న సమయంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ముఖ్యమంత్రిగా కేసీఆర్, మంత్రులుగా హరీష్ రావు, కేటీఆర్, ఎంపీగా కవిత ఎన్నికయ్యారని..ఆ తర్వాత వీరంతా ప్రాజెక్టు అలైన్మెంట్లు, డిజైన్లు మార్చి వేసి కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిని, అంచనాలను పెంచారని ఆరోపించారు. మొత్తంగా కాళేశ్వ రం ప్రాజెక్టు నిర్మాణం పేరుతో వేల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకోవాలని ప్రణాళిక రచించారని దీనిపై కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరా రు.కాగా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోగా, అన్నారం బ్యారేజీ వద్ద లీకులు కనిపించాయి. ఈ నేపథ్యంలో కాళేశ్వరం పేరుతో కేసీఆర్ భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆరోపించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తొలిరోజే ఏసీబీకి ఈ ఫిర్యాదు రావడంతో ఎటువంటి చర్యలు ఉండబోతున్నాయనేది ఉత్కంఠగా మారింది..

# తెలంగాణలో దొరల పాలన పోయి ప్రజా పాలన వచ్చింది : బొజ్జ రఘువరెడ్డి

**కాప్రాలో సంభరాలు జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు**

: తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన నుంచి విముక్తి చెంది ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యం ప్రారంభమైందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు భొజ్జ రఘువరెడ్డి అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా ఎనుముల రేవంత్రెడ్డి ప్రమాణస్వీకారం చేయడంతో భోజ్జ రఘువరెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి ఈసిఐఎల కూడలీలలో భాణనంచా కాల్చి మిఠాయిలు పంచుకుని సంభరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా రఘువరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమమే ద్యేయంగా ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు సుధీర్ఘ పాదయాత్ర చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి దక్కుతుందని అన్నారు. ప్రజల కష్టాలు సమస్యలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రిగా ఉంటే సమస్యలు పరిక్షరం అవుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడంతో పాటు పేద ప్రజల సంక్షేమం, అభివృద్దే లక్ష్యంగా పాలన సాగుతుందని ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి, మేడ్చల్ జిల్లా దళిత విభాగం అధ్యక్షడు పత్తికుమార్, కాసుల పోచయ్యగౌడ్, చర్లపల్లి డివిజన్ అధ్యక్షుడు గడ్డం యాదగిరి, కాప్రా డివిజన్ అధ్యక్షుడు శేషు, నెమలి అనిల్, సింగిరెడ్డి వెంకటరెడ్డి, గోపాలయాదవ్, సందిఫ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# కలకలం రేపుతున్న శర్మిష్ట బుక్...విశ్లేషణ)

ప్రణబ్ ముఖర్జీ జీవితంపై ఆయన కూతురు శర్మిష్ఠ రాసిన పుస్తకం జాతీయ రాజకీయాల్లో దుమారం రేపుతోంది. తాను ప్రధాని కాకుండా సోనియాగాంధీ అడ్డుపడ్డినట్లు ప్రణబ్ ముఖర్జీ తనతో చెప్పారని శర్మిష్ఠ ఈ పుస్తకంలో రాశారు. పదవినే ఆశించనపుడు, అసంతృప్తే ఉండదని తన తండ్రి చెప్పినట్లు శర్మిష్ట రాశారు.. అలాగే రాహుల్‌గాంధీ రాజకీయంగా పరిణ తి చెందలేదనీ, ఆయన పార్లమెంటుకు రెగ్యులర్‌గా రాకపోవడంపై తన తండ్రికి నచ్చకపోయేదన్నారు.దివంగత మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ, తన తండ్రికి గురించిన విషయాలతో ఆయన కూతురు శర్మిష్ట ముఖర్జీ పుస్తకం రాశారు. ప్రణబ్ డైరీ, ఆయన తనతో చెప్పిన విషయాల ఆధారంగా శర్మిష్ట ముఖర్జీ 'ఇన్ ప్రణబ్, మై ఫాదర్: ఏ డాటర్ రిమెంబర్స్' బుక్‌లో కీలక విషయాలు వెల్లడిరచారు. ఈ పుస్తకంలోని విషయాలు ప్రస్తుతం సంచలనంగా మారుతోంది. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ గురించి తన తండ్రికి ఉన్న అభిప్రాయాలను పంచుకున్నారు. రాహుల్ గాంధీకి నెహ్రూ`గాంధీ అహంకారం వచ్చినప్పటికీ, వారి రాజకీయ చతురత రాలేదని పేర్కొన్నట్లు ప్రణబ్ కూతురు వెల్లడిరచారు. ఆయనకు రాజకీయ పరిపక్వత లేదని డైరీలో రాసుకున్నట్లు ఆమె తెలిపారు. ప్రధాని నరేంద్రమోడీ గురించి శర్మిష్ట ముఖర్జీ సంచలన విషయాలు వెల్లడిరచారు. ప్రణబ్ ముఖర్జీకి, మోడీకి ఉన్న సంబంధాల గురించి వెల్లడిరచారు. ప్రధాని మోడీతో, ప్రణబ్ ముఖర్జీకి విచిత్రమైన సంబంధం ఉందని, మోడీ ఎప్పుడూ ప్రణబ్ ముఖర్జీ కాళ్లకు నిజాయితీతో నమస్కరించేవారని చెప్పారు.ప్రణబ్ ముఖర్జీ రాష్ట్రపతిగా ఎన్నికైన సందర్భంలో తన విధులు, బాధ్యతల గురించి స్పష్టంగా ఉండేవారని, మోడీ, తన తండ్రి వేర్వేరు సిద్ధాంతాలకు చెందిన వారైనప్పటికీ, పాలనలో తాను జోక్యం చేసుకోనని చెప్పినట్లు ఆమె వెల్లడిరచారు. మోడీ గుజరాత్ ముఖ్యమంత్రి కాకముందు నుంచి వీరిద్దరి మధ్య సంబంధం ఉండేదని ఆమె తెలిపారు.ప్రధాని మోడీ అప్పుడు ఒక సాధారణ పార్టీ కార్యకర్తగా వివిధ కార్యకలాపాల కోసం ఢల్లీకి వచ్చేవాడినని, ఉదయం ప్రణబ్ ముఖర్జీ మార్నింగ్ వాక్ వెళ్లే సమయంలో కలిసే వాడినని, తాను ఎల్లప్పుడు ప్రణమ్ పాదాలకు నమస్కరించేవాడిని'' అని ప్రధాని మోడీ చెప్పారని శర్మిష్ట అన్నారు. ప్రణబ్ డైరీలో ఇది ఓ ఆసక్తికరమైన విషయమని అనుకున్నానని చెప్పారు.గుజరాత్ ముఖ్యమంత్రిగా మోడీ ఉన్న సమయంలో రాష్ట్రపతిని కలిసేందుకు వచ్చినప్పుడు ప్రణబ్ ముఖర్జీ కీలక విషయాన్ని వెల్లడిరచారు. ' అతను కాంగ్రెస్ ప్రభుత్వం, దాని విధానాలపై తీవ్ర విమర్శకుడు, కానీ వ్యక్తిగతంగా ఎప్పుడూ నా పాదాలను తాకుతాడు, ఇది తనకు ఆనందాన్ని ఇస్తుంది, ఎందుకో నాకు అర్థం కాదు' అని ప్రణబ్ ముఖర్జీ రాశారని శర్మిష్ట చెప్పారు.రాష్ట్రపతి, ప్రధాన మంత్రి సంబంధాలు కేవలం వ్యక్తిగత సంబంధంపై నిర్మించబడలేదని, రాష్ట్రపతిగా ఎన్నికైన ప్రభుత్వంలో జోక్యం చేసుకోకుండా ఉండాల్సిన బాధ్యత కూడా తనపై ఉందని ప్రణబ్ విశ్వసించారని ఆయన కూతురు తెలిపారు. ప్రజలు మీకు అధికారం ఇచ్చారని, మీ పాలనలో జోక్యం చేసుకోనని, కానీ ఏదైనా రాజ్యాంగపరమైన విషయంలో సాయం కావాలంటే నేను ఉంటానని ప్రణబ్ చెప్పినట్లు మోడీ తనతో వెల్లడిరచారని శర్మిష్ట తెలిపారు. 2009 సార్వత్రిక ఎన్నికల ముందు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. తాను సంకీర్ణ ప్రభుత్వానికి అనుకూలం కాదని చెప్పిన ఘటనను తన తండ్రి డైరీలో పేర్కొన్నారని ఆమె వెల్లడిరచారు. 2004`2014 వరకు ప్రణబ్, రాహుల్ గాంధీల మధ్య పెద్దగా కలుసుకోలేదని వెల్లడిరచారు. ''రాహుల్ చాలా మర్యాదగా ప్రవర్తిస్తారు, అనేక ప్రశ్నలు అడుగుతారు, కానీ రాజకీయాల్లో ఆయన పరిణతి సాధించలేదు, 2013 జూలైలో ఓసారి మా ఇంటికి వస్తే ముందుగా కేబినెట్‌లో చేరి అనుభవం తెచ్చుకోవాలని చెప్పానని, అయితే ఆయన నా సలహాను వినిపించుకోలేదు.'' అని ప్రణబ్ డైరీలో రాసుకున్నారు.రాహుల్ గాంధీ రాజకీ య భవిష్యత్తు గురించి ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్ వంటి దోషులను కాపాడేందుకు 2013లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తీసుకువచ్చిన ఆర్డినెన్స్‌ని కాంగ్రెస్ అధినేతగా ఉన్న రాహుల్ గాంధీ చింపేసి చెత్తబుట్టలో పడేసిన తీరుపై ప్రణబ్ ముఖర్జీ కలత చెందినట్లు శర్మిష్ట ముఖర్జీ అన్నారు. రాహుల్ గాంధీ రాజకీయంగా పరిపక్వతతో లేరని తన తండ్రి చెప్పినట్లు వెల్లడిరచారు. అతను అవగాహన లేకుండా ఉన్నారని ప్రణబ్ భావించారని ఆమె తెలిపారు. గాంధీ`నెహ్రూల అహంకారమంతా రాహుల్ గాంధీకి వచ్చింది, కానీ వారి రాజకీయ చతురతే ఆయనకు అబ్బలేదని డైరీలో రాసుకున్నారని పుస్తకంలో పేర్కొన్నారు.2014 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోరపరాజయం తర్వాత రాహుల్ గాంధీ తరుచుగా పార్లమెంట్‌కి గైర్హాజరు కావడం పట్ల ప్రణబ్ ముఖర్జీ అసంతృప్తితో ఉండేవారని శర్మిష్ట తెలిపారు. సోనియాగాంధీని ప్రధాని చేయాలనే ఆశలు తనకు లేవని ప్రణబ్ ఓ జర్నలిస్టుకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చెప్పారని ఆమె చెప్పారు. 2004లో సోనియాగాంధీ ప్రధాని పీఠం వద్దన్న తర్వాత తన తండ్రి ప్రణబ్‌తో పాటు మన్మోహన్ సింగ్ పేర్లు వినిపించాయని, ప్రధాని మంత్రి పదవి వద్దని, మన్మోహన్ సింగ్ ప్రధాని అవుతారని తనకు చెప్పినట్లు తన తండ్రి చెప్పినట్లు శర్మిష్ట తెలిపారు.



# 10న కాప్రా కాపు కులాల కార్తీకమాస వన భోజన మహోత్సవం



తెలంగాణవీణ, కాప్రా ; కాప్రా కాపు కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీ ఆదివారం కార్తీక మాస వనభోజన మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్షులు శ్రీ రెడ్డి శ్రీనివాస్ రావు తెలిపారు. కాప్రా కాపు కులాల 24వ కార్తీకమాస నవభోజన మహోత్సవం ఆదివారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల 30 నిమిషాల వరకు కీసర ఓఆర్ఆర్ సమీపంలోని మధుర నగర్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ వద్ద నిర్వహించే వనభోజన కార్యక్రమానికి కాపు, తెలగ, బలిజ, ఒంటరి, మున్నూరు కాపు, తూర్పు కాపు సోదర సోదరీమణులకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# బురదలో దిగబడిపోయిన అంబులెన్స్ గర్భిణి కడుపులో శిశువు మృతి



తెలంగాణవీణ;ములుగు: మిగ్‌జాం తుపానుతో కురిసిన అకాల వర్షాలు ములుగు జిల్లాకు చెందిన ఓ కుటుంబంలో తీవ్ర విషాదం మిగిల్చాయి. గర్భిణిని తరలిస్తున్న అంబులెన్స్ వానకు చిత్తడిగా మారిన రోడ్డులో కూరుకుపోయిన సంఘటన ములుగు జిల్లాలోని కోయగూడ ఎల్లాపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. దీనికి కారణం గత కొన్ని రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాలతో రోడ్లన్నీ బురదగా ,చిత్తడిగా మారడం. కాగా, కోయగూడ ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఎనిగంటి రమ్యకు పురిటి నొప్పులు మొదలవుతుండటంతో ఆమెను ఆసుపత్రికి తరలించేందుకు 108 అంబులెన్స్‌ను పిలిపించారు. అయితే, రాంనగర్ నుండి కమలాపురం వెళ్లేదారిలో వాహనం బురదలో కూరుకుపోయింది. దీంతో, స్థానికులు వాహనాన్ని ట్రాక్టర్ సాయంతో బయటకు తీశారు. ఈ క్రమంలో మహిళను ఆసుపత్రికి తరలించడంలో చాలా ఆలస్యం జరగడంతో ఆమె కడుపులోని శిశువు ఉమ్మనీరు మింగి మృతిచెందింది. ఈ ఘటనతో మహిళ కుటుంబం తీవ్ర విషాదంలో కూరుకుపోయింది. రోడ్ల నిర్వహణ సరిగ్గా ఉండి ఉంటే ఈ విషాదం జరిగి ఉండేది కాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రెండు సంవత్సరాలుగా రోడ్ల నిర్మాణం పనులు పూర్తి చేయలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# విద్యార్థి నాయకుడి నుంచి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి



తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో ఈ పేరు ఒక సంచలనం. తెలంగాణ ఆవిర్భావం తర్వాత ఎక్కడో అట్టడుగుకు పడిపోయిన కాంగ్రెస్ పార్టీని అగ్రభాగాన నిలపటంలో రేవంత్ పాత్ర ఎంతో కీలకం. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ పగ్గాలు చేపట్టాక ఎంతో అగ్రెసివ్‌గా ఉంటూ బీఆర్ఎస్ ప్రభుత్వంపై పోరు సాగించారు. సీఎం కేసీఆర్‌ను గద్దెదించి తీరుతామని శపథం చేసి మరీ.. చెప్పిన మాట నిలబెట్టుకున్నారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టి , ముఖ్యమంత్రిగా పదవిస్వీకారం చేశారు. రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రయాణం మొదట్నుంచి సంచలనాలమయమే. మహబూబ్‌నగర్ జిల్లాలో కొండారెడ్డి పల్లి, వంగూర్‌లో నవంబర్ 08, 1969న ఆయన జన్మించారు. వీరిది వ్యవసాయ కుటుంబం. తండ్రి అనుముల నర్సింహ రెడ్డి, తల్లి అనుముల రామచంద్రమ్మ. చిన్ననాటి నుంచే రాజకీయాల పట్ల ఆసక్తి ఉన్న రేవంత్.. గ్రాడ్యుయేషన్ చదువుతున్న సమయంలో ABVP విద్యార్థి విభాగంలో స్టూడెంట్ లీడర్‌గా పని చేశారు. ఏవీ కాలేజీ నుంచి రేవంత్ డిగ్రీ పూర్తి చేశారు. మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జైపాల్‌రెడ్డి సోదరుడి కుమార్తె గీతారెడ్డితో 1992లో ఆయనకు వివాహం జరిగింది. రేవంత్, గీతా దంపతులకు నైమిషా రెడ్డి ఏకైక సంతానం. 2004లో తెలుగుదేశం పార్టీలో చేరిన రేవంత్ రెడ్డి.. 2006లో మహబూబ్‌నగర్ జిల్లాలోని మిడ్జిల్ జెడ్పీటీసీగా పోటీ చేయటానికి టీడీపీ నామినేషన్ తిరస్కరించటంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి గెలిచారు. అలా సంచలన నాయకుడిగా అప్పట్లో వార్తల్లోకి వచ్చారు. మళ్లీ 2008లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేసి ఎంఎల్‌సీగా గెలిచారు. అనంతరం టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడి సమక్షంలో ఆ పార్టీలో చేరారు. ఆ మరుసటి ఏడాదే అంటే 2009లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నియోజకవర్గం నుంచి శాసనసభకు టీడీపీ అభ్యర్థిగా పోటీచేసి గెలిచారు. మళ్లీ 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత.. తెలంగాణలోని కొడంగల్ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా రెండోసారి గెలిచారు. టీటీడీపీ శాసనసభా పక్ష నేతగానూ వ్యవహరించారు. 2015లో తెలంగాణ శాసన మండలి ఎన్నికల సందర్భంగా టీడీపీ అభ్యర్థికి అనుకూలంగా ఓటు వేయాలంటూ.. నామినేట్ ఎంఎల్ఏ స్టీఫెన్‌సన్‌కు రేవంత్‌రెడ్డి లంచం ఇవ్వజూపారంటూ ఒక స్టింగ్-ఆపరేషన్ వీడియోతో సహా ఆరోపణలు రావటంతో ఏసీబీ ఆయన్ను అరెస్టు చేసింది. 45 రోజులకు పైగా జైలు జీవితం గడిపి బెయిల్‌పై విడుదలయ్యారు. 2017లో టీడీపీకి గుడ్‌బై చెప్పి.. మరికొందరు టీడీపీ నాయకులతో సహా ఢిల్లీకి వెళ్లి రాహుల్‌గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ముగ్గురు వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్లలో రేవంత్‌రెడ్డి ఒకరుగా నియమితులయ్యారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ నుంచి ఓటమి పాలైనా.. మరసటి ఏడాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలుపొందారు. 2021లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు. ఆ తర్వాత సీనియర్లు, జూనియర్లను కలుపుకొని కాంగ్రెస్ పార్టీని నడిపించిన రేవంత్.. అన్నీతానే 2023లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోని లోపాలను ఎత్తిచూపుతూ.. కాంగ్రెస్ ద్వారా అభివృద్ధి సాధ్యమని ప్రజల్లోకి వెళ్లారు. అలా కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయాన్ని కట్టబెట్టి ఇప్పుడు సీఎం రేసులోనూ ఉన్నారు.

# 19 అసెంబ్లీలో అగ్రకులాలదే పెత్తనం

## 52శాతం ఎమ్మెల్యేలు వారే!



తెలంగాణ వీణ, హైదరాబాద్ : 119మంది ఎమ్మెల్యేలు ఉన్న తెలంగాణ అసెంబ్లీలోకి ఈ సారి 43మంది రెడ్డి కులానికి చెందిన వారే అడుగుపెట్టనున్నారు. 13 మంది వెలమలు, నలుగురు కమ్మలు, బ్రాహ్మణ, వైశ్య కులాల నుంచి ఒక్కొక్కరు అసెంబ్లీలో అడుగుపెడతారు. అటు బీసీల ఎమ్మెల్యేల సంఖ్య 19గా ఉంది.తెలంగాణ, ఏపీ రాజకీయాలను కులాలను వేరు చేసి చూడలేం. కులసమీకరణలు, లెక్కలు లేకుండా ఎన్నికలు జరగవు. ఎస్సీ, ఎస్టీలకు ఫిక్సడ్ సీట్లు ఉంటాయి.. మిగిలిన కులాల వారికి ఉండవు. ఎవరైనా ఓపెన్‌గా కంటెస్ట్ చేయవచ్చు. గెలవచ్చు.. అసెంబ్లీలోకి అడుగుపెట్టవచ్చు. ఇక ఎన్నికల్లో ఆ కులానికి ఇది చేస్తాం.. ఈ కులం కోసం ఇది చేస్తాం అని చెబుతు ఓట్లు అడుగుతారు అభ్యర్థులు. మహిళా కోటా కావాలని రోడ్లు ఎక్కుతారు కానీ అసలు టికెట్ కూడా ఇవ్వరు.. ఇక బీసీల కోసం కులగణన చేపడతామని చెబుతారు కానీ టికెట్లు ఇవ్వడంలో వారికి కూడా మొండిచెయ్యే. తెలంగాణ ఎన్నికలు ఫలితాల తర్వాత ఆసక్తికర లెక్కలు బయటకొచ్చాయి. తెలంగాణలో మొత్తం 119నియోజకవర్గాలున్నాయి. అందులో 31 రిజర్వ్‌డ్ సీట్లు. అంటే ఎస్సీ, ఎస్టీ సీట్లు. ఈ సీట్లలో మిగిలినవారు పోటీచేసే ఛాన్స్ లేదు. మొత్తం 19సీట్లలో ఎస్సీలు, 12సీట్లలో ఎస్టీలు నిలబడతారు. ఇక మిగిలిన 88సీట్లు ఓపెన్ క్యాటగిరి. అంటే ఎవరైనా నిలపడొచ్చు. ఈ 88సీట్లలో ఈసారి 43 మంది రెడ్డిలు, 13 మంది వెలమలు, నలుగురు కమ్మలు, బ్రాహ్మణ, వైశ్యకులాల నుంచి ఒక్కొక్కరు అసెంబ్లీలో అడుగుపెడతారు. అంటే 119 మంది ఎన్నికైన ప్రతినిధులలో 52శాతం అగ్రకులాల వారే ఉన్నారు.ఇటీవలి కాలంలో ఎక్కువగా కులగణన గురించి దేశవ్యాప్తంగా తీవ్ర చర్చజరిగింది. ముఖ్యంగా బీసీల శాతం తేల్చేందుకు కులగణన చేపడతామని పలు పార్టీలు ప్రకటించాయి. బీసీల సంఖ్య ఎక్కువగా ఉన్న చోట్ల రిజర్వేషన్ శాతాన్ని పెంచుతామని చెప్పాయి. ఇక తెలంగాణలో గెలిస్తే 'బీసీ'నే సీఎంగా చేస్తామని బీజేపీ ప్రకటించింది కూడా. అయితే నిజానికి బీసీ ఎమ్మెల్యేల సంఖ్య చాలా తక్కువగా ఉంది. ఈ సారి తెలంగాణ అసెంబ్లీలో అడుగుపెట్టేవారిలో 19 మంది బీసీ ఎమ్మెల్యేలు ఉన్నారు. అంటే 16శాతం మంది బీసీలన్నమాట. అటు బీసీ జనాభా 50శాతానికి పైగా ఉందని అంచనా. ఇక 1983 నుంచి తాజా అసెంబ్లీ ఎన్నికల వరకు రెడ్డిలు, వెలమలు, కమ్మలు వారి జనాభా తక్కువగా ఉన్నా అసెంబ్లీలో మెజారిటీ సీట్లలో వారే ఉంటున్నారు. 40 ఏళ్లుగా అధికారంలో ఉన్న పార్టీతో సంబంధం లేకుండా రెడ్డి ఎమ్మెల్యేలు సగటున 30 నుంచి 43, వెలమలు 8 నుంచి 13 మధ్య, కమ్మలు 3`8 మధ్య, బ్రాహ్మణులు 1 నుంచి 7 మధ్య ఉన్నారు.

# కొత్త కేబినెట్ లో మంత్రులు.. ప్రొఫైలు



తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణలో కొత్త కేబినెట్ కొన్ని గంటల్లో కొలువు దీరనుంది. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న రేవంత్ రెడ్డి.. మంత్రి వర్గంలో 11 మందికి చోటు కల్పించారు. పార్టీలో సుదీర్ఘకాలంగా పని చేస్తున్న నేతలకు ప్రాధాన్యత ఇచ్చారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్నం ప్రభాకర్ గౌడ్, నల్గొండ నుంచి గెలుపొందిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వరంగల్ ఈస్ట్ నుంచి గెలుపొందిన కొండా సురేఖతోపాటు మరికొందరు సీనియర్లను తన టీంలోకి తీసుకున్నారు. మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో నుంచి నాల్గో సారి విజయం సాధించారు. ఖమ్మం జిల్లాలోని వైరా మండలంలోని స్నానాల లక్ష్మీపురం మల్లు భట్టి విక్రమార్క స్వగ్రామం. హైదరాబాద్‌లోని నిజాం కళాశాల నుంచి గ్రాడ్యుయేషన్, హైదరాబాద్ విశ్వవిద్యాలయం నుంచి పీజీ పూర్తి చేశారు. 2009లో తొలిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2009లో చీఫ్ విప్‌గా పని చేశారు. అంతకు ముందు ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. 2011న ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ డిప్యూటీ స్పీకర్‌గా పని చేశారు. 2014లో మధిర నియోజకవర్గం నుంచి రెండోసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2018లో మధిర నుంచే మూడోసారి గెలుపొందారు. 2019 నుంచి అఒఖ లీడర్‌గా ఉన్నారు. మంథని నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపాద రావు, జయమ్మ దంపతులకు 1969 మే 30న జన్మించారు. ఐఏఎస్ అధికారి శైలజ రామయ్యర్‌తో వివాహం జరిగింది. మంథని నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఉమ్మడి ఏపీలో పౌర సరఫరాలు, శాసన వ్యవహారాల మంత్రిగా పని చేశారు. ఢల్లీ విశ్వవిద్యాలయంలో న్యాయ విద్యను అభ్యసించారు. 1998లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో న్యాయవాదిగా కూడా పేరు నమోదు చేసుకున్నారు. తండ్రి శ్రీపాదరావు హత్యతో 1999లో రాజకీయాల్లో వచ్చారు శ్రీధర్‌బాబు. 1999 శాసనసభ ఎన్నికల్లో మంథని నుంచి మొదటి సారిగా గెలుపొందారు. 2004, 2009, 2018, 2023 మంథని నుంచి విజయం సాధించారు. 2004`2019 వరకు ప్రభుత్వ చీఫ్ విప్ కూ?డ ఉన్నారు. 2010`2014 వరకు కిరణ్‌కుమార్ రెడ్డి కేబినెట్‌లో శాసన సభ వ్యవహారాల మంత్రిగా, 2009`10 వరకు ఉన్నత విద్య, ఎన్నారై వ్యవహారాల మంత్రిగా విధులు నిర్వహించారు. 2014లో మేనిఫెస్టో కమిటీ ఛైర్మన్ గా ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పొన్నం ప్రభాకర్ గౌడ్ 1967 మే 8న జన్మించారు. తల్లిదండ్రుల పేర్లు సత్తయ్య ` మల్లమ్మ. 2000 ఏప్రిల్ 21న మంజులతో వివాహం జరిగింది. ఉస్మానియా యూనివర్సిటీలో బిఏ, ఎల్ఎల్‌బి పూర్తి చేశారు. 2009లో కరీంనగర్ పార్లమెంట్ నుంచి తొలిసారిగా పోటీ చేసి విజయం సాధించారు. అత్యంత పిన్న వయస్సులో ఎంపీగా ఎన్నికైన నేతగా పొన్నం పేరు మీద రికార్డు ఉంది. విద్యార్థి ఉద్యమకారుడిగా రాజకీయ ప్రయాణం ప్రారంభించారు. 2022 డిసెంబర్ 10న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడుగా కూడా ఉన్నారు. 2023లో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ కమిటీ చైర్మన్ గా ఉన్నారు. 2014, 2019 ఎన్నికల్లో కరీంనగర్ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కరీంనగర్ అసెంబ్లీ నుంచి ఓటమి పాలయ్యారు. 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా హుస్నాబాద్ నియోజకవర్గం నుంచి విజయం సాధించి ఇప్పుడు మంత్రి అవుతున్నారు. కొండా సురేఖ తెలంగాణ రాజకీయాల్లో ఫైర్ బ్రాండ్‌గా పేరు తెచ్చుకున్న నేత.1965 ఆగస్ట్ 19న జన్మించారు. 1995లో మండల పరిషత్‌కు ఎన్నికల్లో విజయం సాధించి సంచలనంగా మారారు. 1996లో పీసీసీ సభ్యురాలుగా పని చేశారు. 1999లో శాయంపేట నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2000లో ఏఐసీసీ సభ్యురాలిగా నియమితులయ్యారు. 2004లో శాయంపేట నుంచి రెండో సారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009లో పరకాల నుంచి అసెంబ్లీకి మూడోసారి ఎన్నికయ్యారు. 2009లో వైఎస్ కేబినెట్‌లో మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. 2011లో ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసిన సురేఖ జగన్ వెంట నడిచారు. 2013లో వైసీపీకి రాజీనామా చేశారు. 2014 ఎన్నికల్లో వరంగల్ తూర్పు నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా నాలుగోసారి విజయం సాధించారు. 2018లో బీఆర్ఎస్‌కు రాజీనామా, కాంగ్రెస్‌లో చేరారు. 2023లో వరంగల్ తూర్పు నుంచి ఎమ్మెల్యేగా ఐదోసారి గెలుపొందారు. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్‌లో కీలకమైన నేతల్లో ఒకరు. 1963 మే 23న జన్మించిన ఈయన ఎన్ఎస్‌యూఐ ద్వారా రాజకీయాల్లోకి వచ్చారు. 1999, 2004, 2009, 2014 ఎన్నికల్లో విజయం సాధించారు. నల్గొండ స్థానం నుంచి వరుసగా 3 సార్లు విజయం సాధించిన తొలి సభ్యుడయ్యారు. వైఎస్, రోశయ్య మంత్రివర్గాల?లో ఐటీ, యువజన సర్వీసులు, క్రీడల మంత్రిగా కూడా పని చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి మంత్రివర్గంలో మౌలిక వసతులు, పెట్టుబడులు శాఖల మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. తెలంగాణ ఉద్యమ నేపథ్యంలో 2011 అక్టోబరు 5న మంత్రి పదవికి రాజీనామా చేశారు.

2018 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపీగా గెలుపొందారు. బీఆర్ఎస్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ పై 4500 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. 2022 ఏప్రిల్ 10న శాసనసభ ఎన్నికల స్టార్ క్యాంపెనర్‌గా నియమితులయ్యారు. 2023 సెప్టెంబర్ 20న కాంగ్రెస్ ఎన్నికల స్క్రీనింగ్ కమిటీలో స్థానం దక్కించుకున్నారు. ధనసరి అనసూయ అంటే తెలియకపోవచ్చేమో కానీ సీతక్క అంటే తెలియని వారు ఉండరు. తెలుగు రాజకీయాల్లో సీతక్క ఓ సంచలనంగా చెప్పవచ్చు. 15 ఏళ్లకుపైగా మావోయిస్టుగా అజ్ఞాతంలో ఉంటూ పోరాటాలు చేశారు. తర్వాత జనజీవన స్రవంతిలో కలిసిపోయి రాజకీయ జీవితం ప్రారంభించారు. ములుగు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేసి విజయం సాధిస్తూ వస్తున్నారు. నాలుగు సార్లు పోటీ చేస్తే మూడుసార్లు విజయం సాధించారు. మొదట్లో సీతక్క జననాట్య మండలి ద్వారా గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను చైతన్యవంతులను చేసేవాళ్లు.. సీతక్క 1988లో నక్సల్‌లో చేరినప్పుడు సీతక్కా 10 వ తరగతి చదువుతున్న విద్యార్థి. పూలన్ దేవి రచనల నుంచి ప్రేరణ పొంది, ఆర్థిక దోపిడీ కులవాద వివక్షపై కోపంతో నక్సల్స్‌లో చేరారు. జనశక్తి (సీపీఐ) (ఎంఎల్) పార్టీలో చేరి పోరాటం చేశారు. చాలా సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో జనశక్తి సాయుధ పోరాటంలో మహిళా నక్సలైట్‌గా, దళం లీడర్‌గా ప్రధాన భూమిక వహించారు.ఎన్టీఆర్ పిలుపు మేరకు మావోయిస్టులు జన జీవన స్రవంతిలో కలిసిపోయారు. 2001లో హైదరాబాద్లో న్యాయవాదిగా మారడానికి ఎల్.ఎల్.బి చదివారు. స్థానికంగా మంచి పేరు ఉన్నందున చంద్రబాబు ఆమెకు టికెట్ ఇచ్చారు. దీంతో సీతక్క రాజకీయ రంగప్రవేశం చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. 2004లో జరిగిన సాధారణ ఎన్నికల్లో ములుగు నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున పోటీ చేశారు. 2009 ఎన్నికల్లో మహాకూటమి అభ్యర్థిగా తెలుగుదేశం పార్టీ తరపు నుంచి పోటీ చేసి వీరయ్యపై గెలిచారు. 2014లోమూడో సారి టీడీపీ అభ్యర్థినిగా బరిలో నిలిచి అజ్మీరా చందూలాల్ చేతిలో ఓడిపోయారు. తర్వాత టీడీపీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018, 2023లో కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించారు. ఇప్పుడు మంత్రిగా ప్రమాణం చేయనున్నారు. మంత్రిగా ప్రమాణం చేయబోతున్న తుమ్మల నాగేశ్వరరావు ఖమ్మం నియోజకవర్గం నుంచి విజయం సాధించారు. 1953 నవంబరు 15న జన్మించిన ఈయన.. 1982లో తెలుగుదేశం పార్టీ నుంచి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 1983లో టీడీపీ అభ్యర్థిగా సత్తుపల్లి నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఎన్టీఆర్ కేబినెట్‌లో చిన్న నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేశారు. 1985, 1994,1999లో శాసనసభకు ఎన్నికయ్యారు. సత్తుపల్లి నుంచి నాలుగుసార్లు అసెంబ్లీకి ఎన్నికయ్యారు. 1995, 1996 లో మరోసారి చిన్న నీటి పారుదల శాఖ మంత్రిగా బాధ్యతలు తీసుకున్నారు. 1999లో ఎక్సైజ్ శాఖ మంత్రిగా పని చేశారు. 2001లో రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ఉన్నారు. 2014లో బీఆర్ఎస్‌లో చేరారు. 2015లో ఎమ్మెల్సీ ఎన్నికై మంత్రిగా పని చేశారు. 2016లో పాలేరు నుంచి అసెంబ్లీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కేసీఆర్ కేబినెట్‌లో రోడ్లు భవనాల శాఖ మంత్రిగా ఉన్నారు. 2023లో కాంగ్రెస్‌లో చేరిన తుమ్మల నాగేశ్వరరావు ఈసారి ఖమ్మం అసెంబ్లీ నుంచి పోటీ చేసి విజయం సాధించారు. ఎన్టీఆర్, చంద్రబాబు, కేసీఆర్, రేవంత్ రెడ్డి కేబినెట్లలో మంత్రిగా తుమ్మల పని చేసిన రికార్డు సొంతే చేసుకున్నారు.

# యావరేజ్ టాక్ తో హాయ్... నాన్న

'దసరా' విజయం తర్వాత నేచురల్ స్టార్ నాని నటించిన సినిమా 'హాయ్ నాన్న'. దసరా మాస్ అయితే... హాయ్ నాన్న క్లాస్! ఈ సినిమాలో 'సీతారామం' ఫేమ్ మృణాల్ ఠాకూర్ హీరోయిన్. 'బేబీ' కియారా ఖన్నా కీలక పాత్రలో నటించింది. మనసుకు హాయినిచ్చేలా ప్రచార చిత్రాలు, పాటలు ఉన్నాయి. తెలుగుతో పాటు తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ రోజు సినిమా విడుదలైంది.

నాని ముంబైలో ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్. అతని ఆరేళ్ళ కుమార్తె పేరు మహి ('బేబీ' కియారా ఖన్నా). పాపకు కథలు చెప్పడం తండ్రి అలవాటు. అమ్మ కథ చెప్పమని ప్రతిసారీ అడుగుతూ ఉంటుంది. క్లాస్ ఫస్ట్ వస్తే చెబుతానని మదర్ ప్రామిస్ చేస్తాడు విరాజ్. మహి ఫస్ట్ వస్తుంది. కానీ, అమ్మ కథ చెప్పడు. తెల్లారిన తర్వాత తండ్రికి చెప్పకుండా మహి బయటకు వెళుతుంది. ఆ చిన్నారిని ఓ ప్రమాదం నుంచి యష్ణ (మృణాల్ ఠాకూర్) కాపాడుతుంది. ఇద్దరు కలిసి కాఫీ షాపులో కూర్చుంటారు. అక్కడికి విరాజ్ వస్తాడు. కంపల్సరీ అమ్మ కథ చెప్పాలని పట్టుబట్టడంతో మరో దారి లేక చెప్పడం మొదలు పెడతాడు. విరాజ్ పెద్ద ఫోటోగ్రాఫర్ కాకముందు... అతడికి వర్ష (ఆ పాత్రలో యష్ణను మహి ఊహించుకుంటుంది ` అంటే మృణాల్ ఠాకూర్) పరిచయం అవుతుంది. అది ప్రేమగా మారుతుంది. వర్ష సంపన్నురాలు. విరాజ్ మిడిల్ క్లాస్. తల్లి చెబుతున్నా వినకుండా విరాజ్ ఇంటికి వస్తుంది. పెళ్లి చేసుకుంటుంది. వాళ్ళకు ఓ అందమైన పాప జన్మిస్తుంది. విరాజ్ కథ చెబుతుంటే అతడు ప్రేమించిన అమ్మాయి పాత్రలో తనను తాను ఊహించుకుంటుంది యష్ణ. విరాజ్‌ను ప్రేమిస్తుంది. అసలు... పాప జన్మించిన తర్వాత ఏమైంది? విరాజ్, వర్ష ఎందుకు విడిపోయారు? వర్ష ఎక్కడికి వెళ్ళింది? వర్ష కుటుంబ నేపథ్యం ఏమిటి? తల్లిదండ్రులు ఎవరు? ఓ వారంలో అరవింద్ (అంగద్ బేడీ)తో పెళ్లి పెట్టుకుని విరాజ్‌తో ప్రేమలో పడిన యష్ణ... అతడికి తన మనసులో మాటను చెప్పిందా? లేదా? చివరకు ఏమైంది? అనేది సినిమా చూసి తెలుసుకోవాలి. తండ్రి కుమార్తె అనుబంధం, ఇద్దరి మధ్య ప్రేమ నేపథ్యంలో తెలుగు తెరకు కొత్త కాదు. తల్లి లేని కుమార్తెను ఎంతో ప్రేమగా చూసుకునే తండ్రిని చూసి మనసు ఇచ్చిన అమ్మాయిల కథలు కూడా కొత్త కాదు. ఆల్రెడీ వచ్చిన కథల మధ్య 'హాయ్ నాన్న'ను కొత్తగా నిలబెట్టిన అంశం ఏది? అని చూస్తే... తల్లి పాత్ర!'హాయ్ నాన్న'లో కథానాయకుడు, కుమార్తె కంటే తల్లి పాత్ర చాలా కీలకమైనది. ఆ పాత్రకు ఇచ్చిన ట్విస్ట్, ఆ ట్విస్ట్ చుట్టూ నడిచే సీన్లు కూడా! బహుశా... నానికి కూడా ఆ పాయింట్ నచ్చి కథ ఓకే చేశారేమో!? అయితే... ఆ ట్విస్ట్ వచ్చే వరకు నడిచే ప్రేమకథ రెగ్యులర్ డ రొటీన్ అనిపిస్తుంది. ఒక దశలో 'సారొచ్చారు' ఛాయలు సైతం కనిపిస్తాయి. మధ్యలో పాటలు కాస్త ఉపశమనం ఇస్తాయి. ఒక్కసారి ట్విస్ట్ రివీల్ అయ్యాక గుండె రఁఝల్లుమంటుంది. ట్విస్ట్ రివీల్ చేసిన తర్వాత నుంచి ముగింపు వరకు కాస్తో కూస్తో ఆసక్తిగా కథను నడిపాడు దర్శకుడు. ప్రేమ, హీరో హీరోయిన్ల మానసిక సంఘర్షణ. మన మనసులో బాధను, ప్రేమను అన్నిసార్లూ



బయటకు వ్యక్తం చేయలేం. అలాగని, దాచుకోలేం. అటువంటి పరిస్థితిని తెరపై ఆవిష్కరించడానికి శౌర్యువ్ ట్రై చేశారు. మానసిక సంఘర్షణను హృద్యంగా ఆవిష్కరించిన దర్శకుడు... ప్రేక్షకులు సైతం ఆ ప్రేమను ఫీలయ్యేలా తీయడంలో ఫెయిల్ అయ్యారు. ఒక్కసారి ట్విస్ట్ రివీల్ అయ్యాక... హీరో కథ విని హీరోయిన్ ప్రేమలో పడిరదని తెలిశాక... తర్వాత జరిగే సన్నివేశాలను ఊహించడం పెద్ద కష్టం ఏమీ కాదు. క్లైమాక్స్ కోసం వెయిట్ చేయడం తప్ప చేసేది ఏమీ ఉండదు.శౌర్యువ్ కథకు, సన్నివేశాలకు హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతం ప్రాణం పోసింది. పాటల కంటే నేపథ్య సంగీతం ఎక్కువ బలంగా నిలిచింది. ప్రతి సన్నివేశం ఓ అందమైన పెయింటింగ్ ఉన్నట్లు ఉంది. సాను జాన్ వర్గీస్ సినిమాటోగ్రఫీ సూపర్బ్. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైన్ కూడా! నిర్మాతలు ఖర్చుకు వెనుకాడలేదు. ప్రతి సన్నివేశంలో ఆ ఖర్చు కనిపించింది.నటీనటులు ఎలా చేశారంటే: స్టైలిష్ డ హ్యాండ్సమ్ నాని స్క్రీన్ మీద కనిపించారు. ఇప్పటివరకు నాని చేసిన సినిమాల్లో 'హాయ్ నాన్న' ది బెస్ట్ లుక్ అని చెప్పవచ్చు. నటన వస్తే... భావోద్వేగభరిత సన్నివేశాల్లో జీవించారు. ఆయనను చూసి భార్య, కుమార్తె అంటే ప్రేమ ఉన్న ప్రతి ఒక్కరూ ఎమోషనల్ అవుతారు. సహజ నటనతో నాని మరోసారి ఆకట్టుకున్నారు.వర్షగా ప్రేమ కథలో కంటే... యష్ణగా ప్రజెంట్ కథలో మృణాల్ ఠాకూర్ లుక్ డ స్టైలింగ్ బావున్నాయి. మృణాల్ సైతం కొన్ని సన్నివేశాల్లో ఏడిపిస్తారు. చిన్మయి డబ్బింగ్ కూడా అందుకు ఓ కారణం అని చెప్పాలి. అంత సహజంగా చెప్పారు. 'బేబీ' కియారా ఖన్నా నటన ముద్దొస్తుంది. అంత చిన్న వయసులో ఎమోషనల్ సీన్ చేసిన ఆమె ప్రతిభను మెచ్చుకోకుండా ఉండలేం. జయరామ్ నటన, ఆయన ఇమేజ్ వల్ల తండ్రి పాత్రకు హుందాతనం వచ్చింది. పతాక సన్నివేశాలకు బలం చేకూరింది. హీరో స్నేహితుడిగా ప్రియదర్శి మధ్యలో కాస్త నవ్వించారు. హిందీ నటుడు అంగద్ బేడీకి తొలి తెలుగు చిత్రమిది. అరవింద్ కృష్ణ పాత్రలో సెటిల్డ్ పెర్ఫార్మన్స్ చేశారు. ఆయన సోదరుడిగా 'బేబీ' ఫేమ్ విరాజ్ అశ్విన్ రెండు మూడు కీలక సన్నివేశాల్లో కనిపించారు. పాటలో శృతి హాసన్ డ్యాన్స్, ఆ గ్రేస్ సూపర్బ్. రితికా నాయక్ ఓ పాటలో ఓ పాటలో సందడి చేశారు. నేహా శర్మ ఓ సన్నివేశంలో తళుక్కున మెరిశారు. చివరగా చెప్పేది ఏంటంటే: 'హాయ్ నాన్న' ఓ ఎమోషనల్ జర్నీ! ఇంటర్వెల్ ట్విస్ట్ సంథింగ్ డిఫరెంట్ డ కొత్తగా ఉంది. ట్విస్ట్ తీసి చూస్తే... ఇదొక రొటీన్ సినిమా.ఈ కథను నమ్మి ప్రాణం పెట్టి నటించిన మృణాల్ ఠాకూర్ డ నానికి... సంగీతంతో కథకు ప్రాణం పోసిన హేషమ్ అబ్దుల్ వహాబ్ కు రియల్లీ హ్యాట్సాఫ్. వాళ్ళ కోసం అయితే ఎటువంటి అంచనాలు పెట్టుకోకుండా ఓసారి థియేటర్లకు వెళ్లే ప్రయత్నం చేయండి. ఇంకో విషయం గుర్తు పెట్టుకోండి... సినిమా చాలా నిదానంగా ముందుకు వెళుతుంది.



## భయపెడుతున్న 'పిండం' ది స్కేరియస్ట్ ఫిల్మ్' ట్రైలర్

ప్రేక్షకులను భయపెట్టడమే లక్ష్యంగా తెలుగులో అసలుసిసలైన హారర్ చిత్రం రాబోతోంది. అదే 'పిండం'. 'ది స్కేరియస్ట్ ఫిల్మ్' అనేది ఉప శీర్షిక. ప్రముఖ హీరో శ్రీరామ్, ఖుషీ రవి జంటగా నటించిన ఈ సినిమాతో సాయికిరణ్ దైదా దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కళాహి మీడియా బ్యానర్‌పై యశ్వంత్ దగ్గుమాటి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ సినిమా డిసెంబర్ 15వ తేదీన ప్రపంచవ్యాప్తంగా భారీగా విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా చిత్ర ట్రైలర్ ను విడుదల చేశారు మేకర్స్. పిండం ట్రైలర్ గురువారం ఉదయం 11:45 గంటలకు విడుదలైంది. 3 నిమిషాల 45 సెకన్ల నిడివి గల ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగింది. ఈశ్వరీ రావుతో ''మరణం అనేది నిజంగానే అంతమా?. మరణించిన తరువాత ఏం జరుగుతుంది అనేది ఎవరైనా చెప్పగలరా?. కోరికలు తీరని వారి ఆత్మలు ఈ భూమ్మీద నిలిచిపోతాయా?. ఆ ఆత్మలు మనకు నిజంగానే హాని చేయగలవా?'' అంటూ నిజ జీవితంలో కూడా ఎందరో తెలుసుకోవాలనుకునే ఆసక్తికర విషయాలను అవసరాల శ్రీనివాస్ అడగడంతో ట్రైలర్ ప్రారంభమైంది. చాలా కాలంగా ఎవరూ నివసించని ఒక ఇంటిలోకి కథానాయకుడు శ్రీరామ్ కుటుంబం వస్తుంది. ఆ ఇంట్లో వారికి అనుకోని సంఘటనలు ఎదురవుతాయి. ఆత్మ ఆ కుటుంబానికి నిద్ర కూడా లేకుండా, ప్రాణ భయంతో వణికిపోయేలా చేస్తుంది. అలాంటి సమయంలో వారికి సాయం చేయడానికి వచ్చిన ఈశ్వరీ రావు ''మీ కుటుంబాన్ని వేధిస్తున్నది ఒక్క ఆత్మ కాదు'' అని చెప్పడం మరింత ఉత్కంఠగా మారింది. అసలు అక్కడ ఏం జరుగుతుంది? ఆ ఆత్మల కథ ఏంటి? వాటి నుంచి శ్రీరామ్ కుటుంబాన్ని ఈశ్వరీ రావు రక్షించిందా? అనే ప్రశ్నలను రేకెత్తిస్తూ ట్రైలర్ నడిచింది. ఇక ప్రారంభంలో అవసరాల శ్రీనివాస్ అడిగిన ప్రశ్నలకు సమాధానం అన్నట్లుగా ''ఒక వస్తువుని తగలబెట్టినా, నరికినా, పూడ్చినా అది అంతమైపోతుందని మనం భ్రమపడతాం. కానీ ఆ వస్తువులోని అంతర్గత శక్తిని, ఆ ఎనర్జీని మనం ఎప్పటికీ నిర్మూలించలేం. ఇది శాశ్వత సత్యం.'' అని ఈశ్వరీ రావు చెప్పిన మాటతో ట్రైలర్ ను ముగించిన తీరు ఆకట్టుకుంది. ట్రైలర్ లో కెమెరా పనితనం కానీ, నేపథ్య సంగీతం కానీ హారర్ చిత్రానికి తగ్గట్టుగా అద్భుతంగా కుదిరాయి. మొత్తానికి ట్రైలర్ చూస్తుంటే థియేటర్ లో ప్రేక్షకులు అసలైన హారర్ అనుభూతిని పొందడం ఖాయమనిపిస్తోంది. ట్రైలర్ తో ఈ సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి. 'పిండం' అనేది కంప్లీట్ హారర్ చిత్రంగా ఉండబోతుంది. ఇది యదార్థ సంఘటనల ఆధారంగా రాసుకున్న కథ అని, ఇంతటి భయానక హారర్ చిత్రాన్ని టాలీవుడ్ ఇంతవరకూ చూడలేదని చిత్ర బృందం చెబుతోంది. పిండం కథ ప్రస్తుతం అలాగే 1990 మరియు 1930 లలో.. ఇలా మూడు కాలక్రమాలలో జరుగుతుంది. స్క్రీన్‌ప్లే ఈ చిత్రానికి హైలైట్‌గా నిలవనుంది. తారాగణం: శ్రీరామ్, ఖుషి రవి, ఈశ్వరీ రావు, అవసరాల శ్రీనివాస్, రవివర్మ తదితరులు

## 'డెవిల్'.. డిసెంబర్ 29న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్

వైవిధ్యమైన సినిమాలను చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న టాలీవుడ్ హీరో నందమూరి కళ్యాణ్ రామ్. ఆయన కథానాయకుడిగా నటిస్తోన్న లేటెస్ట్ పీరియాడిక్ స్పై థ్రిల్లర్ 'డెవిల్'. 'ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్' ట్యాగ్ లైన్. ఇప్పటి వరకు విడుదలైన ఈ సినిమా గ్లింప్స్‌లో హీరో పాత్ర తీరు తెన్నులు, డెవిల్ పాత్రలో తను ఒదిగిపోయిన విధానం, లుక్‌కి ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వచ్చింది. అలాగే హీరోయిన్ సంయుకా మీనన్ లుక్ కి కూడా చాలా మంచి స్పందన వచ్చింది. ఇప్పటీ వరకు కళ్యాణ్ రామ్ చేయనటువంటి జోనర్ మూవీ.. భారీ బడ్జెట్ తో చేస్తున్నారు. దీంతో సినిమాపై మంచి ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ అయ్యాయి. ప్రేక్షకులు, అభిమానులు ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూడటం ప్రారంభించారు. ఈ నేపథ్యంలో డిసెంబర్ 29న ఈ చిత్రాన్ని ప్రపంచ వ్యాప్తంగా భారీ ఎత్తున రిలీజ్ చేయబోతున్నారు. 'డెవిల్' చిత్రంలో ఎవరికీ అంతు చిక్కని ఓ రహస్యాన్ని ఆయన ఛేదించే బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్‌గా నందమూరి కళ్యాణ్ రామ్ ఆకట్టుకోబోతున్నారు. గత ఏడాది తెలుగు సినీ ఇండస్ట్రీలో వన్ ఆఫ్ బిగెస్ట్ హిట్ మూవీగా నిలిచిన 'బింబిసార'తో మెప్పించిన కళ్యాణ్ రామ్ ఈ ఏడాది 'డెవిల్'తో మెప్పించటానికి రెడీ అవుతున్నారు. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తూ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రాన్ని తెలుగు, హిందీ, తమిళ్, కన్నడ భాషల్లో రిలీజ్ చేస్తున్నారు. ఎన్నో మంచి చిత్రాను మనకు అందించిన అభిషేక్ పిక్చర్స్ సంస్థలో రూపొందుతోన్న ఈ సినిమాకు శ్రీకాంత్ విస్సా మాటలు, స్క్రీన్ ప్లే, కథను అందించారు. హర్షవర్దన్ రామేశ్వర్ సంగీత సారథ్యం వహిస్తుండగా సౌందర్ రాజన్ సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేశారు. గాంధీ నడికుడికర్ ఈ సినిమాకు ప్రొడక్షన్ డిజైనర్‌గా బాధ్యతలను నిర్వహించారు. తమ్మిరాజు ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నారు.



## తికమకతాండ మూవీ గ్రాండ్ ప్రీ రిలీజ్ ఈవెంట్

తికమకతాండ అనే ఊర్లోని ప్రజలందరికీ మతిమరుపు అనే ఒక కొత్త కాన్సెప్ట్ తో డిసెంబర్ 15న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ మూవీకి సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ గా జరిగింది. ట్విన్స్ హరికృష్ణ, రామకృష్ణ హీరోలుగా యాని, రేఖ నిరోషా హీరోయిన్లుగా వెంకట దర్శకత్వంలో వస్తున్న సినిమా తికమకతాండ. ఈ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి ముఖ్య అతిథులుగా ప్రొడ్యూసర్స్ సి. కళ్యాణ్ గారు, దామోదర్ ప్రసాద్ గారు మరియు ప్రసన్నకుమార్ గారు వచ్చి మూవీ టీం కి అభినందనలు తెలిపారు. ప్రొడ్యూసర్ సి. కళ్యాణ్ గారు మాట్లాడుతూ : నేను ముఖ్యంగా ఈ కార్యక్రమానికి రావడానికి గల కారణం రమణ ఇప్పుడు మీ అందరూ పిలుచుకునే వెంకట్ గౌతమ్ దగ్గర అసిస్టెంట్ గా పనిచేసి ఈరోజు నా తికమకతాండ అనే మూవీతో మన ముందుకి దర్శకుడుగా పరిచయం అవుతున్నాడు. చాలా కష్టపడ్డారు ఈ సినిమా తీయడానికి ఈ సినిమా వెంకట్ కి మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నా. అలాగే ట్విన్స్ టెక్నీషియన్స్ గా వచ్చి హీరోలుగా ఎదిగింది ఫైట్ మాస్టర్ రామ్ లక్ష్మణ్ కానీ డైరెక్ట్ గా ఈ ట్విన్స్ రామ్, హరి ఇద్దరూ హీరోలుగా తెలుగ ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నారు. అలాగే హీరోయిన్లు యాని, రేఖ నిరోషా అందరూ చాలా కష్టపడి సినిమాను మన ముందుకు తీసుకొస్తున్నారు. టి ఎస్ ఆర్ మూవీ మేకర్స్ పైన తిరుపతి శ్రీనివాసరావు గారు ఎంతో కష్టపడి వెంకట్ ని నమ్మి సినిమాని నిర్మించారు సో అందరికీ సినిమా మంచి విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. చిన్న సినిమా బాగుంటే ఇండస్ట్రీ బాగుంటుంది సో చిన్న సినిమా పెద్ద సినిమా అని కాకుండా మంచి సినిమాగా ఆదరించి సక్సెస్ చేయాలని కోరుకుంటున్నా అన్నారు.




ప్రొడ్యూసర్ దామోదర్ ప్రసాద్ గారు మాట్లాడుతూ : ఇందాకే సినిమా ట్రైలర్ చూసాము చూసినప్పుడు చాలా ఇంట్రెస్టింగ్ అనిపించింది టిఎస్ఆర్ మూవీ మేకర్స్ పై తిరుపతి శ్రీనివాస్ గారు నిర్మించిన ఈ సినిమా ఖచ్చితంగా సక్సెస్ అవుతుంది అని నమ్ముతున్నాను. వెంకట్ చాలా కష్టపడే వ్యక్తి కొంచెం టైం పట్టింది దర్శకుడుగా రావడానికి కానీ కష్టానికి తగిన ప్రతిఫలం కచ్చితంగా ఉంటుంది ఈ సినిమా తనకి మంచి సక్సెస్ అవ్వాలని అవుతుందని కోరుకుంటున్నా అన్నారు. ప్రొడ్యూసర్ ప్రసన్న కుమార్ గారు మాట్లాడుతూ : తికమకతాండ ఈ టైటిలే చాలా విచిత్రంగా అనిపించింది టైటిల్ బేస్ చేసుకుని సినిమాలు హిట్ అయినా ఉన్నాయి సో ఇది కూడా అలాంటి కోవలోకే చెందుతుంది. వెంకట్ గౌతమస్యమైన దగ్గర అసిస్టెంట్ గా పనిచేసి ఈ రోజున తన దర్శకత్వంలో తికమకతాండా అనే మూవీతో మన ముందుకు వస్తున్నారు. సో కచ్చితంగా దానికి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్న. అలాగే హీరోలు హరికృష్ణ, రామకృష్ణ హీరోయిన్స్ యాని, రేఖా నిరోషాకి మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నా. ఈ రోజున చిన్న సినిమా పెద్ద సినిమ అని లేదు ఒక మంచి సినిమా మాత్రమే. ఈ సినిమా కచ్చితంగా తెలుగు ప్రేక్షకులు ఆదరించి మంచి సక్సెస్ చేస్తారని ఆశిస్తున్న అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ సురేష్ బొబ్బిలి గారు మాట్లాడుతూ : ఈ సినిమా మ్యూజిక్ డైరెక్టర్ అవకాశం దొరకడం చాలా ఆనందంగా ఉంది. ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్ వెంకట్ గారికి ప్రొడ్యూసర్ తిరుపతి శ్రీనివాసరావు గారికి ధన్యవాదాలు తెలుపుకున్నారు. డైరెక్టర్ వెంకట్ గారు మాట్లాడుతూ : ముందుగా ఈ కథ ప్రొడ్యూసర్ తిరుపతి శ్రీనివాస రావు గారికి చెప్పినప్పుడు ఆయన ఒకటే చెప్పారు నేను నా కొడుకులు కోసమే ఈ సినిమా తీయడానికి రెడీ అవుతున్నాను అన్నారు. హీరోల హరికృష్ణ రామకృష్ణ కి స్టోరీ బాగా నచ్చడంతో ఈ సినిమా మొదలైంది. హరికృష్ణ, రామకృష్ణ, యాని, రేఖ అందరూ బాగా సపోర్ట్ చేశారు. శివన్నారాయణ గారు, రాకెట్ రాఘవ, యాదమ రాజు, భాస్కర్ ప్రతి ఒక్కరు క్యారెక్టర్ కూడా చాలా హైలెట్ గా ఉంటుంది ప్రతి ఒక్కరు నాకు సపోర్ట్ చేస్తారు. నేను ఏదో పెద్ద తోపు సినిమా తీశానని చెప్పను ఒక మంచి సినిమా తీశాను అని అయితే కచ్చితంగా చెప్పగలను. ఈ సినిమా ఖచ్చితంగా సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. అలాగే ఈ మూవీ కి సపోర్ట్ చేయడానికి వచ్చిన ప్రొడ్యూసర్స్ శ్రీ కళ్యాణ్ గారు దామోదర్ ప్రసాద్ గారు మరియు ప్రసన్న కుమార్ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ప్రొడ్యూసర్ తిరుపతి శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ : మా ఈవెంట్ కి సపోర్ట్ చేయడానికి వచ్చిన సి. కళ్యాణ్ గారికి దామోదర్ ప్రసాద్ గారికి ప్రసన్న కుమార్ గారికి కృతజ్ఞతలు తెలుపుకున్నారు. చాలా కష్టపడి ఈ సినిమా తీశాం తెలుగు ప్రేక్షకులు మా ఈ ప్రయత్నాన్ని ఆశీర్వదిస్తారని ఆశిస్తున్నామన్నారు. హీరోయిన్ రేఖ నిరోషా మాట్లాడుతూ : ఈ సినిమాలో అవకాశం ఇచ్చిన వెంకట్ గారికి ప్రొడ్యూసర్ తిరుపతి శ్రీనివాస్ రావు గారికి ధన్యవాదాలు. నా కోస్టార్స్ హరికృష్ణ, రామకృష్ణ, యాని తో కలిసి వర్క్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ మూవీ మా అందరికీ మంచి సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. హీరోయిన్ యాని మాట్లాడుతూ : నా చిన్నతనం నుండి సినిమాలు చేస్తున్న నా లైఫ్ లో నాకు మర్చిపోలేని క్యారెక్టర్ వచ్చింది రాజన్న మూవీ నుంచి ఎప్పటికీ ఆ సినిమా లో అవకాశం ఇచ్చిన విజయేంద్రప్రసాద్ గారికి నాగార్జున గారికి కృతజ్ఞతలు. నేను ఈ స్థాయిలో ఉండడానికి నా తల్లిదండ్రులే కారణం వారికి ఎప్పుడూ రుణపడి ఉంటాను. ఇప్పుడు హీరోయిన్ గా ఈ సినిమా నా అవకాశం ఇచ్చిన వెంకట్ గారికి కృతజ్ఞతలు. ఈ సినిమా మరి టీం అందరికీ మంచి సక్సెస్ ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. హీరోలు హరికృష్ణ, రామకృష్ణ మాట్లాడుతూ : ఈ సినిమా మా దగ్గర డబ్బు ఉంది కదా అని తీయలేదు సినిమా మీద మాకు ఉన్న ప్యాషన్ తో చేసాం. మా నాన్నగారు మాతో ఈ సినిమా నేను మీకు ఒక స్టెప్పింగ్ లాగే చూపిస్తున్న మీ కష్టంతో మీరు పైకి ఎదగాలి అని చెప్పారు. ఆయన మా పై పెట్టిన నమ్మకాన్ని నిలబెడతాం అలాగే మా బ్యానర్ పేరుని కూడా నిలబెడతామన్నారు.

## నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'సైంధవ్'

విక్టరీ వెంకటేష్ 75వ ల్యాండ్‌మార్క్ మూవీ 'సైంధవ్' 2024లో విడుదలవుతున్న మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్టలలో ఒకటి. వెరీ ట్యాలెంటెడ్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రం సంక్రాంతికి విడుదలకు సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన సైంధవ్ టీజర్, ఫస్ట్ సింగిల్ 'రాంగ్ యూసేజ్ కు ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ నవాజుద్దీన్ సిద్దిఖీ 'సైంధవ్' తో టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఈ చిత్రంలో వికాస్ మాలిక్ అనే పవర్ ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. విశేషం ఏమిటంటే ఈ చిత్రంలో తన పాత్రకు స్వయంగా డబ్బింగ్ చెబుతున్నారు నవాజుద్దీన్ సిద్దిఖీ. తాజాగా తన పాత్రకు సంబధించిన డబ్బింగ్ ని ప్రారభించారు. ఈ మేరకు డబ్బింగ్ స్టూడియో నుంచి స్పెషల్ వీడియోని విడుదల చేశారు. నవాజుద్దీన్ స్వయంగా తెలుగులో డబ్బింగ్ చెబుతున్న ఈ వీడియో ఎంతగానో అలరించింది. నిహారిక ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై వెంకట్ బోయనపల్లి గ్రాండ్ గా నిర్మిస్తున్న ఈ చిత్రానికి సెన్సేషనల్ కంపోజర్ సంతోష్ నారాయణన్ సంగీతం సమకూరుస్తున్నారు. ఎస్.మణికందన్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్, గ్యారీ బిహెచ్ ఎడిటర్.ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, బేబీ సారా, జయప్రకాష్‌లు ఈ సినిమాలో ఇతర ముఖ్య తారాగణం. కిషోర్ తాళ్లూరు సహ నిర్మాత.'సైంధవ్' జనవరి 13, 2024న అన్ని దక్షిణ భారత భాషలు, హిందీలో గ్రాండ్ గా విడుదల కానుంది.తారాగణం: వెంకటేష్, నవాజుద్దీన్ సిద్దిఖీ, ఆర్య, శ్రద్ధా శ్రీనాథ్, రుహాని శర్మ, ఆండ్రియా జెరెమియా, సారా, జయప్రకాష్



## అయోధ్యకు సచిన్, కోహ్లీ



లక్నో, డిసెంబర్ 7, తెలంగాణవీణా: అయోధ్య రాం మందిర్ ప్రతిష్ఠాపన కోసం అందరూ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ప్రాణ్ ప్రతిష్ఠా వేడుకకు దేశంలోని అన్ని సంప్రదాయాలకు చెందిన వారిని ఆహ్వానిస్తున్నారు. ప్రతిష్ఠాపన కార్యక్రమానికి సాధువులు, రామభక్తులు హాజరవుతారు. అటు ప్రముఖులను కూడా పిలవనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ప్రధాని మోదీకి ఇన్విటేషన్ వెళ్లగా తాజాగా పలువురు సెలబ్రెటీలకు సైతం ఆహ్వానం పంపారు. జనవరి 22, 2024న అయోధ్యలో జరిగే రామ మందిర ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా భారత క్రికెట్ దిగ్గజాలైన విరాట్ కోహ్లీ, సచిన్ టెండూల్కర్‌లకు ఆహ్వానం అందినట్లు సమాచారం. ఈ ఇద్దరూ ఆహ్వానాన్ని అంగీకరించి ఈవెంట్‌కు హాజరైతే, క్రికెట్ చరిత్రలో అత్యధిక సెంచరీలు సాధించిన టాప్ ఇద్దరు బ్యాట్స్‌మెన్లు ఒకే మతపరమైన కార్యక్రమంలో కనిపిస్తారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణ పనులు దాదాపు పూర్తయ్యాయి.రామ మందిర ప్రతిష్ఠాపన వేడుకకు 8వేల మంది ప్రముఖులకు ఆహ్వానాలు పంపనున్నారు. లిస్ట్‌లో అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్, ముఖేష్ అంబానీ, రతన్ టాటా లాంటి ప్రముఖులు ఉన్నారు. ఇక రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఈ ఈవెంట్‌కు వచ్చే అవకాశాలు ఉన్నాయి. శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్రం ఈ మేరకు అన్నీ ఏర్పాట్లు చేస్తోందిఅయోధ్య భారతదేశంలోని అతి పురాతన నగరాల్లో ఒకటి. అయోధ్య నగరం చారిత్రాత్మకమైన పవిత్రాలయం ఉన్న ఒక గొప్ప పుణ్యక్షేత్రం. ప్రతి హిందువు తప్పక చూడాలని కోరుకునే ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ఆయోధ్య ఒకటి. శ్రీరాముడు ఆ అయోధ్యపురిలోనే జన్మించినట్లు చరిత్ర చెబుతోంది. విష్ణువు శ్రీరాముడిగా అవతరించిన ప్రదేశమే ఈ అయోధ్య నగరం. అయోధ్యను సాకేతపురం అని కూడా పిలుస్తుంటారు. రామాయణ మహాకావ్య అవిష్కరణకు మూలమే ఈ అయోధ్య నగరం. అయోధ్య నగరం ఉత్తరప్రదేశ్ లోని ఒక పట్టణం. ఫైజాబాద్ జిల్లా ఫైజాబాద్ ను ఆనుకుని..సముద్ర మట్టానికి 305 అడుగుల ఎత్తులో ఉంది. ఒకప్పటి కాలంలో అయోధ్య పట్టణం కోసలరాజ్యానికి రాజధానిగా ఉంది. అయోధ్య శ్రీరాముని చరిత్రలో చాలా ప్రాముఖ్యమున్న నగరం.

## అయోధ్య రామమందిరంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు ఆహ్వానం

**అయోధ్యలో రామ మందిరం నిర్మాణం జనవరి నాటికి పూర్తయ్యే అవకాశం**
**2024 జనవరి 22న ఆలయంలో ప్రాణ ప్రతిష్ట**
**వివిధ రంగాల ప్రముఖులకు ఆహ్వానాలు**
**దాదాపు 7 వేల మంది అతిథులను ఆహ్వానించనున్న తీర్థ క్షేత్ర ట్రస్టు**

అయోధ్యలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రామ మందిరం వచ్చే ఏడాది జనవరి నాటికి సిద్ధం కానున్నట్టు తెలుస్తోంది. ఆలయ నిర్మాణ పనులు నిర్వహిస్తున్న శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు జనవరి 22న ఆలయంలో ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుప తలపెట్టింది. ఈ విశిష్ట కార్యక్రమానికి దాదాపు 7 వేల మంది అతిథులను ఆహ్వానిస్తున్నారు.
గౌతమ్ అదానీ, ముఖేశ్ అంబానీ, రతన్ టాటా వంటి వ్యాపార దిగ్గజాలు, అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్ వంటి అగ్రశ్రేణి నటులు, సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి క్రీడా ప్రముఖులను, వివిధ రంగాల్లో పేరెన్నికగన్న వ్యక్తులను ఈ కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నారు. తాజాగా, టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను కూడా శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆహ్వానం పలికింది. అయోధ్య రామ మందిరంలో ప్రాణ ప్రతిష్ట క్రతువుకు రావాలని కోరింది. కాగా, ఈ కార్యక్రమ ఆహ్వానితుల జాబితాలో ప్రముఖ పాత్రికేయులు కూడా ఉన్నారు. ప్రజాసేవకులు, రిటైర్డ్ సైనికాధికారులు, న్యాయవాదులు, పద్మ అవార్డు గ్రహీతలను సైతం ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నారు.



## అతని కోసం సన్‌రైజర్స్ భారీ ఖర్చు చేయవచ్చు



IPL 2024 సీజన్ మినీ వేలానికి రంగం సిద్ధమైంది. ఈ నెల 19న దుబాయ్ వేదికగా ఈ క్యాష్ రిచ్ లీగ్ వేలాన్ని నిర్వహిస్తున్నట్లు ఇప్పటికే బీసీసీఐ ప్రకటించింది. రిటెన్షన్ ప్రక్రియ కూడా ముగియగా.. ఆటగాళ్ల ట్రేడింగ్ విండోకు డిసెంబర్ 12న తెరపడనుంది. ఇప్పటికే ఫ్రాంచైజీలు తమకు కావాల్సిన ఆటగాళ్లను రిటైన్ చేసుకొని భారంగా మారిన ప్లేయర్లను వేలంలోకి వదిలేసాయి.వేలం కోసం తమ ప్రణాళికలను సిద్ధం చేసుకుంటున్నాయి. జట్టుకు కావాల్సిన ఆటగాళ్ల కోసం కోట్లు కుమ్మరించేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ మినీ వేలాన్ని ఉద్దేశించి టీమిండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వన్డే ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన రచిన్ రవీంద్ర కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ భారీ మొత్తంలో ఖర్చు చేసే అవకాశం ఉందన్నాడు.బుమ్రా గురించి ముంబయి ఇండియన్స్ కీలక ప్రకటన.. మరో ట్విస్ట్?బుమ్రా గురించి ముంబయి ఇండియన్స్ కీలక ప్రకటన.. మరో ట్విస్ట్?
'వికెట్లను తీయగల సత్తా ఉన్న స్పిన్నర్‌తో పాటు బ్యాటింగ్‌లో రాణించగలిగే ఆటగాడి కొరత సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో ఉంది. గత సీజన్‌లో ఆదిల్ రషీద్‌ను తీసుకున్నప్పటికీ.. అతను ఆ సమస్యను తీర్చలేకపోయాడు. దాంతో అతన్ని వదులుకుంది. జట్టులో ఇప్పటికే మయాంక్ మార్కండే ఉన్నాడు. కానీ అతని కంటే మెరుగ్గా బౌలింగ్ చేయగలిగిన స్పిన్నర్ సన్‌రైజర్స్‌కు అవసరం.
వాషింగ్టన్ సుందర్, మార్కో జాన్సెన్ రూపంలో ఆల్‌రౌండర్లు ఉన్నా రచిన్‌ను తీసుకుంటే ఆ విభాగం మరింత బలోపేతం కావడం ఖాయం. అలాగే ఓపెనర్‌గా రచిన్ అద్భుత ప్రదర్శన కనబర్చాడు. ఓపెనర్‌గా అభిషేక్ శర్మ ఒకవైపు దూకుడుగా ఆడే బ్యాటరే కానీ.. రెండో ఓపెనర్‌తో పాటు బ్యాకప్‌గా సన్‌రైజర్స్‌కు సరైన ప్లేయర్ లేడనే చెప్పాలి. ఈ సమస్యలన్నింటీని సన్‌రైజర్స్ రచిన్ రవీంద్రతో తీర్చుకోవాలని భావిస్తోంది. అతని కోసం తీవ్రంగా పోటీ పడనుంది.'అని ఇర్ఫాన్ పఠాన్ చెప్పుకొచ్చాడు.



## మ్యాచ్ మధ్యలో గంభీర్-శ్రీశాంత్ మధ్య గొడవ.. మ్యాచ్

**ముగిశాక గంభీర్‌పై శ్రీశాంత్ నిప్పులు**
**సూరత్‌లో లెజండ్స్ లీగ్ క్రికెట్ 2023**
**ఇండియా కేపిటల్స్-గుజరాత్ జెయింట్స్ మధ్య మ్యాచ్‌లో గొడవ**
**అంపైర్ల జోక్యంతో సద్దుమణిగిన వైనం**
**మ్యాచ్ ముగిశాక గంభీర్‌పై నిప్పులు చెరుగుతూ వీడియో విడుదల చేసిన శ్రీశాంత్**



టీమిండియా మాజీ ఆటగాళ్లు శ్రీశాంత్, గౌతం గంభీర్ మ్యాచ్ మధ్యలో మైదానంలోనే గొడవ పడ్డారు. అంపైర్ల జోక్యంతో అప్పటికి సద్దుమణిగినా, మ్యాచ్ ముగిశాక గంభీర్‌పై శ్రీశాంత్ నిప్పులు చెరిగాడు. అతడి తీరుతో తీవ్ర మనస్తాపానికి గురైనట్టు చెబుతూ ఆవేదన వ్యక్తం చేశాడు. లెజండ్స్ లీగ్ క్రికెట్ 2023లో భాగంగా నిన్న సూరత్‌లోని లాలాభాయ్ కాంట్రాక్టర్ స్టేడియంలో ఇండియా కేపిటల్స్, గుజరాత్ జెయింట్స్ మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఇండియా కేపిటల్స్ బ్యాటింగ్ ఎంచుకుంది. గంభీర్ క్రీజులో ఉన్నప్పుడు శ్రీశాంత్‌తో వాగ్వివాదం జరిగింది. అంపైర్ల జోక్యంతో గొడవ సద్దుమణిగింది. ఈ మ్యాచ్‌లో కేపిటల్స్ 12 పరుగుల తేడాతో విజయం సాధించింది. మ్యాచ్ అనంతరం శ్రీశాంత్ మాట్లాడుతూ.. గంభీర్‌పై తీవ్ర విమర్శలు చేశాడు. ఎలాంటి కారణం లేకుండా అతడు తనను రెచ్చగొట్టాడని ఆగ్రహం వ్యక్తం చేశాడు. గంభీర్‌కు సహచరులను గౌరవించడం రాదని, అతడి తీరు తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని పేర్కొన్నాడు. "మిస్టర్ ఫైటర్ (గంభీర్)తో ఏం జరిగిందో నేను స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను. ఎలాంటి కారణం లేకుండానే అతడు తన సహచరులతో చీటికీమాటికి గొడవ పడుతుంటాడు. సీనియర్ ఆటగాళ్లంటే కూడా అతడికి గౌరవం లేదు. వీరూ భాయ్ (వీరేంద్రసింగ్)ను కూడా అతడు గౌరవించిన పాపాన పోలేదు. ఈ రోజు కూడా అదే జరిగింది. నావైపు నుంచి ఎలాంటి కవ్వింపు లేకుండానే తరచూ పిలుస్తూ ఇబ్బంది పెట్టాడు. సభ్యత లేకుండా ప్రవర్తించాడు. అతడేమన్నాడో నేను చెప్పలేను" అని ఓ వీడియోలో శ్రీశాంత్ ఆవేదన వ్యక్తం చేశాడు.
కాగా, ఈ మ్యాచ్‌లో గంభీర్ బ్యాట్‌తో అద్భుతంగా రాణించాడు. 30 బంతుల్లో ఏడు ఫోర్లు, సిక్సర్‌తో 51 పరుగులు చేశాడు. శ్రీశాంత్ మూడు ఓవర్లు వేసి ఓ వికెట్ పడగొట్టి 35 పరుగులు ఇచ్చుకున్నాడు.

## గుజరాత్ సంప్రదాయ నృత్యం గార్బాకు యునెస్కో గుర్తింపు

**వెల్లడించిన ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్**
**నవరాత్రి రోజుల్లో కనువిందు చేసే పురాతన నృత్యం**
**ప్రపంచవ్యాప్తంగా ఉన్న గుజరాతీలకు గర్వకారణమన్న సీఎం**
**మన వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు స్ఫూర్తినిస్తుందన్న ప్రధాని**

గుజరాత్ సంప్రదాయ నృత్యం గార్బాకు యునెస్కో గుర్తింపు లభించింది. నవరాత్రుల రోజుల్లో గుజరాత్‌లోని ప్రతీ వీధిలోనూ గార్బా నృత్యం కనువిందు చేస్తుంది. అంతేకాదు, నవరాత్రుల రోజుల్లో దేశంలోని వివిధ ప్రాంతాల్లోనూ ఈ నృత్యం కనిపిస్తుంది. ఇప్పుడీ నృత్యానికి యునెస్కో గుర్తింపు లభించినట్టు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తెలిపారు. గర్బా రూపంలో మాతృమూర్తికి అంకితం చేసే పురాతన సంప్రదాయం సజీవంగా ఉంటూ, మరింత ఆదరణ పెరుగుతోందని ఆయన పేర్కొన్నారు. గుజరాత్‌కు గుర్తింపుగా మారిన గార్బాను యునెస్కో సాంస్కృతిక వారసత్వ జాబితా కింద ఆమోదించిందని పటేల్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న గుజరాతీలకు ఇది గర్వకారణమని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలో దేశ వారసత్వ సంపదకు ప్రాముఖ్యం ఇవ్వడం, అలాంటి వారసత్వాన్ని ప్రపంచవ్యాప్తం చేయడం వల్లే ఇది సాధ్యమైందని కొనియాడుతూ గుజరాత్ ప్రజలకు అభినందనలు తెలిపారు.
గార్బా నృత్యానికి యునెస్కో గుర్తింపు లభించడంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ కూడా స్పందించారు. ఈ గౌరవం మన వారసత్వాన్ని సంరక్షించుకోవడానికి, భవిష్యత్తు తరాలకు అందించేందుకు తమకు స్ఫూర్తినిస్తుందని పేర్కొన్నారు. ఈ గ్లోబల్ గుర్తింపునకు అభినందనలు తెలుపుకుంటున్నట్టు పేర్కొన్నారు.



## బంగ్లాదేశ్ బ్యాటర్ సెల్ఫ్ అవుట్.. టెస్ట్‌ల చరిత్రలో తొలి ఘటన

**న్యూజిలాండ్‌తో మీర్పూర్ వేదికగా నేడు జరుగుతున్న మ్యాచ్‌లో ఘటన**
**జేమిసన్ వేసిన బంతి తన బ్యాట్‌కు తగిలాక చేతితో అడ్డుకున్న బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్**
**అబ్‌స్ట్రక్టింగ్ ది ఫీల్డ్ రూల్ ప్రకారం అవుట్‌గా ప్రకటించిన థర్డ్ అంపైర్**

బంగ్లాదేశ్‌లో మీర్పూర్ వేదికగా న్యూజిల్యాండ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో బంగ్లాదేశ్ బ్యాటర్ ముష్ఫికర్ రహీమ్ సెల్ఫ్ అవుట్ అయ్యాడు. జేమిసన్ వేసిన బంతిని చేతితో అడ్డుకుని పెవిలియన్ బాట పట్టాడు. తొలుత బ్యాటుకు తగిలిన బంతి నేలకు తగిలి పైకి లేచిన తరుణంలో ముష్ఫికర్ దాన్ని చేతితో అవతలి వైపునకు తోశాడు. బంతి వికెట్ల వైపునకు రాకున్నా అతడు అసంకల్పితంగా బంతిని అడ్డుకున్నాడు. ఈ విషయమై న్యూజిలాండ్ క్రీడాకారులు అప్పీలు చేసుకోవడంతో, అతడు అబ్‌స్ట్రక్టింగ్ ది ఫీల్డ్ నిబంధన కింద అవుటయ్యాడు. థర్డ్ అంపైర్ నిర్ణయం ప్రకారం అతడు పెవిలియన్ బాటపట్టాల్సి వచ్చింది. దీంతో, టెస్టు చరిత్రలో ఈ నిబంధన కింద అవుటైన తొలి క్రీడాకారుడిగా చరిత్రకెక్కాడు. గతంలో ఇలాంటి ఘటనలను హ్యాండ్లింగ్ ద బాల్ నిబంధన కింద పరిగణించేవారు. అయితే, ఈ చర్య కూడా అబ్‌స్ట్రక్టింగ్ ద ఫీల్డ్ నిబంధనల కిందే పరిగణించాలన్న భావనతో 2017లో ఈ మేరకు మార్పులు చేశారు. నిబంధనల్లో సరళత కోసం ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇదిలా ఉంటే, సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో తలపడుతున్న బంగ్లాదేశ్ అద్భుత ప్రదర్శన చేస్తోంది. తొలి టెస్టులో ప్రత్యర్థిని మట్టికరిపించిన బంగ్లాదేశ్ రెండో టెస్టులో కూడా న్యూజిలాండ్‌కు ముచ్చెమటలు పట్టిస్తోంది.



## ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల్లో బౌద్ డిస్టిల్లరీస్

**ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై ఐటి దాడులు**

**భారీ మొత్తంలో నగదును సీజ్...50 కోట్ల కరెన్సీ కౌంటింగ్ పూర్తి.మొర్రైంచిన మిషన్స్**




తెలంగాణ వీణ, న్యూఢిల్లీ : ఒడిశా, జార్ఖండ్ రాష్ట్రాల్లో ఉన్న బౌద్ డిస్టిల్లరీస్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీపై ఆదాయపన్ను శాఖ తనిఖీలు చేసింది. ఆ కంపెనీ డిస్టిల్లరీల నుంచి భారీ మొత్తంలో నగదును సీజ్ చేశారు. ఒడిశాలోని బొలన్‌గిరి, సంబల్‌పుర్‌తో పాటు జార్ఖండ్‌లోని రాంచీ, లోహర్‌దాగా లో ఉన్న కంపెనీలపై రెయిడ్ జరిగింది. అయితే అక్కడ ఆఫీసుల నుంచి గుట్టల కొద్దీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆదాయపన్ను శాఖ అధికారులు ఆ నోట్ల కట్టలను లెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు 50 కోట్ల కరెన్సీ కౌంటింగ్ పూర్తి అయ్యింది. కరెన్సీ కట్టలు ఎక్కువగా ఉన్న కారణంగా.. మెషీన్లు పనిచేయడం లేదని, ఆ మొత్తాన్ని లెక్కించేందుకు మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నట్లు ఆదాయపన్నుశాఖ తెలిపింది.చేశారు. ఒడిశాలోని బొలన్‌గిరి, సంబల్‌పుర్‌తో పాటు జార్ఖండ్‌లోని రాంచీ, లోహర్‌దాగా లో ఉన్న కంపెనీలపై రెయిడ్ జరిగింది. అయితే అక్కడ ఆఫీసుల నుంచి గుట్టల కొద్దీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం ఆదాయపన్ను శాఖ అధికారులు ఆ నోట్ల కట్టలను లెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు 50 కోట్ల కరెన్సీ కౌంటింగ్ పూర్తి అయ్యింది. కరెన్సీ కట్టలు ఎక్కువగా ఉన్న కారణంగా.. మెషీన్లు పని చేయడం లేదని, ఆ మొత్తాన్ని లెక్కించేందుకు మరింత సమయం పట్టే అవకాశాలు ఉన్నట్లు ఆదాయపన్నుశాఖ తెలిపింది.

## కొత్త మంత్రులు...వారి శాఖలు



తెలంగాణ వీణ, హైదరాబాద్ : తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. అలాగే ఆయనతో పాటూ 11మంది మంత్రులు కూడా ప్రమాణం చేశారు. మంత్రులందరికీ సీఎం రేవంత్ రెడ్డి.. శాఖాలను కేటాయించారు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి హోమ్ శాఖ కేటాయించారు. అలాగే మల్లు బట్టి విక్రమార్కకు రెవెన్యూ, కోమటిరెడ్డి వెంటకరెడ్డికి పురపాలక శాఖ, తుమ్మల నాగేశ్వరరావుకు రోడ్లు, భవనాలు, పొంగులేటి శ్రీనివాస రెడ్డికి ఇరిగేషన్ శాఖ, శ్రీధర్ బాబుకు ఆర్థిక శాఖ, సీతక్కకు గిరిజన సంక్షేమ శాఖ, జూపల్లి కృష్ణారావుకు పౌరసరఫాల శాఖ, పొన్నం ప్రభాకర్‌కు బీసీ సంక్షేమ శాఖ, కొండా సురేఖకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, దామోదర రాజనర్సింహకు ఆరోగ్య శాఖను కేటాయించారు.ఇదిలావుండగా.. ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలపై తొలి సంతకం చేశారు. రెండవ సంతకం దివ్యాంగురాలు రజనీ ఉద్యోగ నియామక పత్రంపై చేశారు.

## ప్రగతి భవన్ చుట్టూ ఉన్న భారీ కేడ్లు తొలగింపు



హైదరాబాద్,తెలంగాణా వాణా:తెలంగాణలో నిన్న మొన్నటి వరకూ ముఖ్యమంత్రిగా కేసీఆర్ కార్యకలాపాలకు కేంద్ర బిందువుగా ఉన్న ప్రగ తిభవన్ వద్ద మార్పులు చేర్పులుచోటుచేసు కుంటున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రగతి భవన్ ను ప్రజా భవన్ గా మారుస్తామని రేవంత్ రెడ్డి చెప్పిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రగతి భవన్ వద్ద బారికేడ్లను పోలీసులు తొలగిస్తున్నారు.ఇప్పటి వరకూ ప్రగతి భవన్ వద్ద అమలులో ఉన్న ట్రాఫిక్ ఆంక్షలను సైతం ఎత్తి వేశారు. ప్రగతి భవన్ వద్ద బారికేడ్లు రోడ్డులో సగభాగాన్ని ఆక్ర మించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడేది. ఇప్పుడు ఆ అడ్డంకులు తొలగిపోనున్నాయి...

# కమలం...ఆచితూచి అడుగులు




కరీంనగర్, తెలంగాణ వీణా: కాంగ్రెస్ పార్టీ నాలుగు రాష్ట్రాల్లో ఓడిపోయి ఇబ్బందుల్లో ఉంది కాబట్టి? ఇదే విషయాన్ని క్షేత్రస్థాయిలో బిజెపి నాయకులు బలంగా చెప్పగలిగితే పార్లమెంట్ ఎన్నికల్లో గతం కంటే ఎక్కువ సీట్లు గెలుచుకునే అవకాశం ఉంది. సంస్థాగతంగా పార్టీని అభివృద్ధి చేస్తే ఇంకా మెరుగైన ఫలితాలు వచ్చేందుకు ఆస్కారం ఉంది.ఈసారి జరిగిన ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కమల వికాసం తథ్యమని అందరూ అనుకున్నారు. బిజెపి కచ్చితంగా అధికారం లోకి వస్తుందని అందరూ భావించారు. కానీ 8 సీట్లతోనే ఆ పార్టీ సరిపుచ్చుకోవాల్సి వచ్చింది. గోషామహల్ మినహా సిట్టింగ్ కోల్పోవాల్సి వచ్చింది. ఈటల రాజేందర్, రఘునందన్ రావు, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, తల్లోజు ఆచారి వంటి వారు ఓడిపోవడం, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి సొంత నియోజకవర్గంలో అంబర్ పేట లో బిజెపి అభ్యర్థి పరాజయం పాలవడం వంటి ఘటనలు ఆ పార్టీని ఇప్పటికీ అంతర్మథనంలో కొట్టుమిట్టాడేలా చేస్తున్నాయి. గత ఏడాది ఎన్నికలతో పోల్చితే ఈసారి ఎక్కువగా సీట్లు, ఓట్లు సాధించినప్పటికీ.. బిజెపి అధికారంలోకి రావాలి అంటే అది సరిపోదు.బీసీ అజెండా తో ఈసారి ఎన్నికల ప్రచారంలోకి వెళ్లిన భారతీయ జనతా పార్టీకి ఆశించినంత మేర ఓటు బ్యాంకు బదిలీ కాలేదు. అది జరగాలంటే బీసీ ముఖ్యమంత్రి అంశం మీదనే భారతీయ జనతా పార్టీ తుది వరకు పని చేయాలి. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ముఖ్యమంత్రిని చేసిన నేపథ్యంలో? భారతీయ జనతా పార్టీ బీసీ ముఖ్యమంత్రి విధానాన్ని అత్యంత పకడ్బందీగా క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లాలి. అవసరమైతే దీనిని ప్రధాన రాజకీయ అంశంగా తెరపైకి తీసుకురావాలి. ఇక ఎస్సీ ఉప వర్గీకరణ విధానాన్ని కూడా చిత్తశుద్ధితో ముందుకు తీసుకెళ్లాలి. ఇది దళిత సామాజిక వర్గం చిరకాల వాంఛ. ఇప్పటివరకు ఎన్నికైన ప్రభుత్వాలు దళితుల ఉప వర్గీకరణ సంబంధించి ఒక పకడ్బందీ నిర్ణయం అంటూ తీసుకోలేదు. మాదిగల విశ్వరూప సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దళితుల వర్గీకరణ పై నిర్ణయం వెలువరించడం.. మందకృష్ణ మాదిగ సమక్షంలో దానిని ప్రకటించడం ఒక గేమ్ చేంజర్ అని చెప్పుకోవచ్చు.. అయితే ఈ ఉప వర్గీకరణ విధానాన్ని దళితుల్లో క్షేత్రస్థాయి వరకు తీసుకెళ్తే భారతీయ జనతా పార్టీకి మరింత ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది.. ఇవి మాత్రమే కాకుండా హిందూ ధర్మ పరిరక్షణ, విస్తృతి ఒక ప్రధాన అంశంగా బిజెపి ప్రకటించాల్సిన అవసరం ఉంది. హిందువుల పార్టీ అని చెప్పుకునే బిజెపి 2023 ఎన్నికల మేనిఫెస్టోలో ఈ విషయాన్ని విస్మరించడం కొంతమందిని ఇబ్బందికి గురి చేసింది. ఒకవేళ ఎన్నికల మేనిఫెస్టోలో బిజెపి కనుక ఈ విషయం మీద అత్యంత సీరియస్గా దృష్టి సారించి ఉండి ఉంటే ఫలితం మరో విధంగా ఉండేదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఒక బలమైన రాజకీయ శక్తిగా భారత రాష్ట్ర సమితి ఆవిర్భవించింది. గత పది సంవత్సరాలలో బలమైన నాయకత్వాన్ని ఏర్పరచుకుంది. క్షేత్రస్థాయి వరకు విస్తరించిన వ్యవస్థలతో అలరారుతోంది. అయితే ఇటువంటి బలాన్ని ప్రస్తుతం భారతీయ జనతా పార్టీ పొందుపరచుకోవాలి. క్షేత్రస్థాయిలో మరింత బలంగా పార్టీని అభివృద్ధి చేసుకోవాలి. ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ అని తేడా లేకుండా బలపడాలి. గ్రేటర్ హైదరాబాద్ లో ఒక ప్రాంతం అని కాకుండా అన్ని ప్రాంతాల్లోనూ విస్తరించాలి. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఎక్కువ స్థానాలు సాధించింది. ఇక ఈ గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో గత పార్లమెంట్ ఎన్నికల్లో సికింద్రాబాద్ స్థానంలో బిజెపి విజయం సాధించింది. ప్రస్తుతం ఎన్నికల ప్రచారం చేసుకుంటే సికింద్రాబాద్ తో పాటు మల్కాజి గిరి స్థానంలోనూ బిజెపి గెలిచే అవకాశం ఉంది.. ఎందుకంటే ఈ స్థానాల్లో భారత రాష్ట్ర సమితి అభ్యర్థులు విజయం సాధించారు. అయితే పార్లమెంట్ ఎన్నికల విషయానికి వచ్చేసరికి ఇక్కడి ఓటర్ల మనోగతం పూర్తిగా మారిపోతుంది. అందుకే ఈ స్థానాల్లో ఈసారి బిజెపి గెలిచే అవకాశం కనిపిస్తోంది.. ఇదే కాకుండా రాష్ట్రంలో ఉన్న మిగతా పార్లమెంటు స్థానాల్లో కూడా బిజెపి క్షేత్రస్థాయిలో బలాన్ని పెంచుకుంటే మంచి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికీ చాలా జిల్లాల్లో అధ్యక్షుల పని తీరు అంతంతమాత్రంగా ఉంది. వారిని తప్పించి ఉత్సాహంగా పనిచేసే వారికి అధ్యక్ష పదవి అప్పచెపితే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి గణనీయమైన సీట్లు సాధించే అవకాశం ఉంది. అంతేకాదు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లే అవకాశం కూడా ఉంటుంది.. ప్రస్తుతం భారత రాష్ట్ర సమితి ఓడిపోయి నైరాశంలో ఉంది కాబట్టి.. అది జాతీయంగా అడుగులు వేసే అవకాశం అంతంత మాత్రమే కాబట్టి.. కాంగ్రెస్ పార్టీ నాలుగు రాష్ట్రాల్లో ఓడిపోయి ఇబ్బందుల్లో ఉంది కాబట్టి? ఇదే విషయాన్ని క్షేత్రస్థాయిలో బిజెపి నాయకులు బలంగా చెప్పగలిగితే పార్లమెంట్ ఎన్నికల్లో గతం కంటే ఎక్కువ సీట్లు గెలుచుకునే అవకాశం ఉంది. సంస్థాగతంగా పార్టీని అభివృద్ధి చేస్తే ఇంకా మెరుగైన ఫలితాలు వచ్చేందుకు ఆస్కారం ఉంది

# ఐటీ మంత్రిపై చర్చోపచర్చలు





హైదరాబాద్, తెలంగాణా వీణా: తెలంగాణ ఐటీ మినిస్టర్ ఎవరు అన్నదానిపై సోషల్ మీడియాలో కొంత కాలంగా చర్చ జరుగుతోంది. దీనికి కారణం కేటీఆర్ బెస్ట్ ఐటీ మినిస్టర్ అని బీఆర్ఎస్ కార్యకర్తలు సోషల్ మీడియాలో ట్రెండిరగ్ చేయడమే. అయితే కేటీఆర్ మాత్రమే కాదని ఆయనకు మించిన బెస్ట్ ఐటీ మినిస్టర్లు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉంటారని కాంగ్రెస్ మద్దతుదారులు సోషల్ మీడియాలో చర్చ పెడుతున్నారు. గెలిచిన ఎమ్మెల్యేల్లో వీరు అర్హులు అంటూ కొంత మంది పేర్లను తెరపైకి తెచ్చి వారి అర్హతలపై చర్చ పెడుతున్నారు. బెంగళూరు తర్వాత దేశంలోనే హైదరాబాద్ నగరం ఐటీలో అగ్రగామిగా ఉంది. తెలంగాణా ఏర్పడ్డాక రెండు పర్యాయాలు కేసీఆర్ ప్రభుత్వం అధికారంలో ఉంటే, ఆ రెండుసార్లూ ఈ శాఖను కేటీఆరే చేపట్టారు. రాష్ట్రంలో ఐటీ రంగాన్ని బలోపేతం చేయడంలో ఆయన చెప్పుకోదగిన పాత్ర పోషించారు. కొత్త మంత్రివర్గంలో ఐటీ మంత్రి కోసం రెండు పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. వారిలో మాజీ మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత కుందూరు జానారెడ్డి తనయుడు జైవీర్ ఒకరైతే, ఎల్లారెడ్డినుంచి గెలిచిన మదన్ మోహన్ రావు మరొకరని సో,ల్ మీడియా ప్రచారం చేస్తోంది. కొత్తగా ఎన్నికైన యువకుల్లో ఐటీ మంత్రి పదవి చేపట్టేందుకు అన్ని అర్హతలూ ఉన్న ఎమ్మెల్?ల్లో మొదటి పేరు జయవీర్. మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి తనయుడైన జైవీర్.. న్యూ యార్క్ యూనివర్శిటీలో బిజినెస్ ఇంజనీరింగ్ లో మాస్టర్స్ డిగ్రీ తీసుకున్నారు. ఐటీ రంగంపై పూర్తి అవగాహన ఉన్న జైవీర్ కు చురుకైన యువ నాయకుడిగా పేరుంది. చక్కటి వాగ్ధాటి కలిగిన నాయకుడు కూడా. ఆయన శాసనసభకు ఎన్నిక కావడం ఇదే మొదటిసారి. తాజా ఎన్నికల్లో నాగార్జునసాగర్ నియోజకవర్గంనుంచి 56 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు.ఇక ఐటీ మంత్రి పదవికి అన్ని అర్హతలూ ఉన్న మరొక యువ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు. ఎల్లారెడ్డి నుంచి గెలిచి, తాజాగా అసెంబ్లీలోకి అడుగుపెట్టబోతున్న మదన్ మోహన్ కూడా విద్యాధికుడు. ఎన్జీ రంగా అగ్రికల్చర్ యూనివర్శిటీనుంచి ఎమ్మెస్, వార్టన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ నుంచి ఎంబీఏ పూర్తి చేసిన మదన్ మోహన్, ప్రస్తుతం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఐటీ సెల్ అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. యుఎస్ఎమ్ గ్రూప్ చైర్మన్ గానూ, యుఎస్ఎమ్ బిజినెస్ సర్వీసెస్ సిఇఓగానూ వ్యవహరిస్తున్నారు. అనలిటిక్స్ డేటా సర్వీసెస్ సంస్థలో భాగస్వామిగానూ ఉన్నారు. ఐటీ పరిశ్రమపై మంచి అవగాహన , పరిచయాలు ఉన్నాయి. ఈయన బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా చేసిన ఎర్రబెల్లి దయాకర్ రావు అల్లుడు. కొత్తగా ఏర్పడబోయే మంత్రివర్గంలో సమర్థుడైన, ఐటీ రంగంలో ప్రవేశమున్న యువకుడు ఐటీ మంత్రిగా ఉంటేనే ఇప్పటి వరకూ సాధించిన అభివృద్ధి ముందుకు సాగుతుంది. కానీ, కాంగ్రెస్ అధిష్ఠానం కొత్తవారికి మంత్రిమండలిలో ఎంతవరకూ చోటు కల్పిస్తుందన్నది అనుమానమే. ఎందుకంటే, నిబంధనల ప్రకారం తెలంగాణా మంత్రి మండలిలో గరిష్ఠంగా 18మందికి మాత్రమే చోటు కల్పించాలి. కానీ, పార్టీలో పదవులకోసం పోటీ పడుతున్న సీనియర్లు చాలామందే ఉన్నారు. వారిని కాదని పార్టీ అధిష్ఠానం యువకులకు ఐటీవంటి కీలకమైన శాఖను ఎంతవరకూ అప్పగిస్తుందో చూడాల్సి ఉంది.

## ఖుషి ఖుషీగా కొండారెడ్డి వాసులు

మహబూబ్ నగర్, తెలంగాణ వీణా: కొండారెడ్డి పల్లె ఖుషీ ఖుషీగా సంబురాలు చేసుకుంటోంది. మారుమూల గ్రామం నుంచి అంచెలంచెలుగా ఎదిగిన నేత ముఖ్యమంత్రి కావడం సంతోషంగా ఉందంటూ గ్రామస్తులంతా ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. కొండారెడ్డి పల్లెకు వెళ్లిన టీవీ9 తో.. రేవంత్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఉప్పొంగిపోయారు. తెలంగాణ సీఎంగా కాంగ్రెస్ అధిష్ఠానం రేవంత్ రెడ్డిని అధికారికంగా ప్రకటించటంతో.. కొండారెడ్డిపల్లి గ్రామస్తులు పట్టరాని సంతోషాన్ని వ్యక్తం చేశారు. రంగులు చల్లుకుంటూ, స్వీట్లు పంచుకున్నారు. రేవంత్ అంటూ ప్రేమతో పిలిచుకునే కొండారెడ్డిపల్లి గ్రామస్థులు.. తమ పటేల్ సీఎం అయ్యాడంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఇంటి పెద్ద కొడుకు ప్రయోజకుడైతే ఎంత సంతోషం ఉంటుందో.. అంతకంటే ఎక్కువ ఆనందం ఉందని మురిసిపోయారు. రేవంత్ ఎప్పుడు ఊరికి వచ్చినా అందరినీ ఆప్యాయంగా పలకరిస్తాడని గుర్తు చేసుకున్నారు.అత్త, మామ, బావ, అక్క అంటూ వరుసలు కలుపుతూ కలిసిపోతారని.. రేవంత్ ఊరికి వచ్చాడంటేనే పండుగలా ఉంటుందన్నారు. చిన్నా పెద్దా అంతా ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఢల్లీకి రాజైనా.. తల్లికి కొడుకే అన్నట్టు ఆయన ఏ పదవిలో ఉన్న సొంతూరిని.. ఊరి ప్రజలను మాత్రం మర్చిపోరన్నారని అన్నారు గ్రామస్తు లు.పాలమూరు జిల్లా నుంచి సీఎం అయిన రెండో లీడర్‌గా రేవంత్ రెడ్డి చరిత్ర సృష్టించారు. గతంలో హైదరాబాద్ స్టేట్‌కు కల్వకుర్తి నుంచి బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా పని చేశారు. మళ్లీ దశాబ్దాల తర్వాత ఇప్పుడు పాలమూరు ప్రాంతం నుంచి వచ్చిన రేవంత్ రెడ్డి తెలంగాణకు సీఎం అయ్యారు. రేవంత్ మరిన్ని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు కొండారెడ్డిపల్లె వాసులు.




## దుద్దిల్ల శ్రీధర్ బాబు అనే నేను

**`సోనియాగాంధీ, సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన శ్రీధర్ బాబు 1999లో తొలిసారిగా, 2023లో 5వ సారి ఎమ్మెల్యేగా ఎన్నిక**

**`మంథని నియోజకవర్గం నుండి భారీగా తరలివెళ్లిన అభిమానులు కార్యకర్తలు**

మంథని తెలంగాణా వీణా: దుద్దిల్ల శ్రీధర్ బాబు అనే నేను రాష్ట్ర మంత్రిగా దైవ సాక్షిగా ప్రమాణం చేస్తున్నానని గురువారం ఆయన హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో శ్రీధర్ బాబు ప్రమాణస్వీకారం చేశారు. ముందుగా తెలంగాణ ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డి ప్రమాణ శ్రీకారం చేశారు. మంథని నియోజకవర్గం నుండి 5వ సారి ఎమ్మెల్యేగా ఎన్నికైన దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను గురువారం రాష్ట్ర మంత్రిగా గవర్నర్ తమిళ్ సై సౌందర్య రాజన్ ప్రమాణస్వీకారం చేయించారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆయన ప్రమాణస్వీకారం చేశారు. తెలంగాణ ఏర్పాటైన తరువాత తొలిసారిగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో తెలంగాణ ప్రభుత్వంలో తొలిసారిగా మంత్రిగా శ్రీధర్ బాబు కు అవకాశం దక్కింది. శ్రీధర్ బాబుతోపాటు మరో పదిమంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.2009లో అప్పటి వైఎస్ రాజశేఖర్రెడ్డి ప్రభుత్వంలో రాష్ట్ర మంత్రిగా పనిచేసిన శ్రీధర్ బాబు రాజశేఖర్రెడ్డి మరణించిన తరువాత రోశయ్య మంత్రివర్గంలో, కిరన్ కుమార్రెడ్డి మంత్రివర్గంలో మంత్రిగా పనిచేశాడు. ప్రస్తుతం రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో రాష్ట్రమంత్రిగా మరోసారి ప్రమాణస్వీకరాం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంథని నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలోకాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రస్థానం: 1969లో కాటారం మండలం ధన్వాడలో జననం తల్లిదండ్రులు : దుద్దిళ్ల శ్రీపాదరావు, జయమ్మ, భార్యపిల్లలు : శైలజా రామయ్యార్ (సీనియర్ ఐఏఎస్) ఇద్దరు పిల్లలుచదువు : న్యాయవాద విద్యలో ఉత్తీర్ణత ఉమ్మడి రాష్ట్ర హైకోర్టులో న్యాయవాది రాజకీయ అరంగేట్రం : తండి దివంగత స్పీకర్ శ్రీపాదరావు హత్య అనంతరం రాజకీయ ప్రవేశం ఎమ్మెల్యేగా : 1999 తొలిసారిగా మంథని ఎమ్మెల్యేగా ఎన్నికైనారు. వరుసగా 2004, 2009, 2018, 2023లో ఎమ్మెల్యేగా గెలుపొందారు.పదవులు : 2004`06లో తిరుమల తిరుపతి దేవ దేవస్థానం బోర్డు సభ్యుడు, 2004`08 వరకు ప్రభుత్వ విప్, 2009`14 వరకు ఉమ్మడి రాష్ట్రంలో మంత్రి, 2014లో తెలంగాణ ఉద్యమ సమయంలో మంథనిలో ఓటమి, 2018లో తిరిగి మంథని ఎమ్మెల్యేగా విజయం, 2023లో 5వ సారి మంథని ఎమ్మెల్యేగా ఎన్నిక మళ్లీ మంత్రి పదవి 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో టిపిసిసి మ్యానిఫెస్టో కమిటి చైర్మన్ గా శ్రీధర్ బాబు వ్యవహరించారు. శ్రీధర్ బాబు మంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు.

Published and printed by Vulloju Srinivas on behalf of sri veena Publications Printed at Telangana Veena Flat No: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsible for Selection of News Under the PRB Act) Phone Number: 040 3566 8720, RNI Reg No. TELTEL/12280 Reproduction in whole or in part without written